E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 179 (కాంప్లిమెంటరీ కాపీ) 3-4 - 2024 పేజీలు : 12

Digital Edition

రంగారెడ్డి: తుక్కుగూడలో ఈనెల 6 వ తేదీన ఏఐసీసీ భారీ బహిరంగ సభకు ప్లాన్ చేసిందని.. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు తుక్కుగూడ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డితోపాటు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి పరిశీలించారు. 2లో



## లోక్‌సభ ఎన్నికల్లో కుట్రకు తెరదీసిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు



## కేసీఆర్‌కు పదేళ్ల తర్వాత రైతులు గుర్తువచ్చారా: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నిలకు తుక్కుగూడ వేదిక నుంచే కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయి మేనిఫెస్టో విడుదల చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తెలంగాణకు ఇవ్వనున్న ప్రత్యేక నిధులు, అనుమతులను అందులో పొందుపరుస్తామని చెప్పారు. 2లో




## ఏపీ నెత్తిన మరో బండ.. ఆర్బీఐ నుంచి వేల కోట్ల అప్పు

జగన్ సర్కార్ పుణ్యమా అని.. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ నెత్తిన రికార్డ్ స్థాయిలో అప్పు ఉంది. రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేసి, పథకాల రూపంలో డబ్బు పంచడమే పనిగా పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వం.. ఏపీని అప్పుల దిబ్బగా మార్చేసింది. ఇది చాలదన్నట్టు ఇప్పుడు మరో నాలుగు వేల కోట్లు అప్పు చేసింది. పెన్షన్ల (%ావఅంఱశీఅం%) పంపిణీ కోసం నిధులు లేకపోవడంతో.. ఆర్బీఐ (%=దీ×%) తలుపు తట్టింది. సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా రూ.4 వేల కోట్ల రుణం తీసుకుంది. ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన రెండో రోజే జగన్ సర్కార్ అప్పులతో ఖాతా తెరిచిందంటే రాష్ట్ర పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2లో



## మాస్?కా దాస్? మల్లన్న! : మల్కాజిగిరిలో బీజేపీతోనే ఫైట్

మేడ్చెల్ (ప్రతినిధి ) మల్కాజ్‌గిరి లోక్‌సభ మనకు పోటీ కాంగ్రెస్‌తో కాదని. బీజేపీతోనే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను మళ్లీ జరగనివ్వొద్దని సూచించారు. 2లో



### సికింద్రాబాద్ ఎంపీగా

## దానంను గెలిపించడమే మా బాధ్యత

తుక్కుగూడలో ఈనెల 6న కాంగ్రెస్ బహిరంగ సభకు సన్నాహాలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు, మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తుక్కుగూడలో బహిరంగ సభ ఏర్పాట్లపై సమావేశం అయ్యామని.. 10 లక్షల మందిని బహిరంగ సభకు తరలిస్తామని తెలిపారు. సికింద్రాబాద్ ఎంపీగా నాగేందర్‌ను గెలిపించడమే తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. 8న నాంపల్లిలో ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఉంటుందన్నారు.



## భరోసా ఇచ్చేందుకే రైతు దీక్ష .బండి సంజయ్

ఉమ్మడి కరీంనగర్: కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో రైతులతో కలిసి బండి సంజయ్ 'రైతు దీక్ష' చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.



### అన్నపూర్ణ మన తెలంగాణ

### దక్షిణాదికి మనమే ఆసరా

పలు రాష్ట్రాల్లో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు
తెలంగాణ బియ్యానికి పెరిగిన డిమాండ్
కేరళ, కర్నాటకు ఇక్కడి నుంచే ఎగుమతి
కేరళ నుంచి 2లక్షల టన్నుల బియ్యానికి ఆర్డర్
బియ్యం కావాలని కన్నడ ప్రభుత్వం నుంచి రిక్వెస్ట్
వర్షాభావ పరిస్థితుల్లోనూ లక్ష్యం మేరకు సాగైన వరి
యాసంగి సీజన్‌లోనూ ఆదుకోనున్న వరి పంటసీఎంఆర్‌లో జాప్యంతో
తలెత్తిన ఇబ్బందులుబహిరంగ మార్కెట్‌కు తరలిస్తున్న మిల్లర్ల
పౌరసరఫరాల శాఖ అధికారుల చర్యలుకఠిన చర్యలుంటాయని
సీరియస్ హెచ్చరికలు 2లో
మిల్లర్ల నుంచి తిరిగి చేరుతున్న బియ్యం

## ఏపీ నెత్తిన మరో బండ.. ఆర్బీఐ నుంచి వేల కోట్ల అప్పు

జగన్ సర్కార్ పుణ్యమా అని.. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ (%ూఅసష్త్రతీశు ూతీశుంవంష్త్ర%) నెత్తిన రికార్డ్ స్థాయిలో అప్పు ఉంది. రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేసి, పథకాల రూపంలో డబ్బు పంచడమే పనిగా పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వం.. ఏపీని అప్పుల దిబ్బగా మార్చేసింది. ఇది చాలదన్నట్టు ఇప్పుడు మరో నాలుగు వేల కోట్లు అప్పు చేసింది. పెన్షన్ల (%ూవఅంఱశీఅం%) పంపిణీ కోసం నిధులు లేకపోవడంతో.. ఆర్బీఐ (%=దీ×%) తలుపు తట్టింది. సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా రూ.4 వేల కోట్ల రుణం తీసుకుంది. ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన రెండో రోజే జగన్ సర్కార్ అప్పులతో ఖాతా తెరిచిందంటే రాష్ట్ర పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఎన్నికల ముందు వైసీపీకి మరో బిగ్ షాక్..

**ఛానల్ ఫాలో అవ్వండి**

రూ.1000 కోట్లను 7.46 శాతం వడ్డీతో 17 సంవత్సరాలకు ఏపీ సర్కారు రుణం తెచ్చింది. మరో రూ.1000 కోట్ల మొత్తాన్ని 7.46 శాతం వడ్డీతో 19 సంవత్సారాలకు గాను, ఇంకో రూ.1000 కోట్లు 7.46 శాతం వడ్డీతో 20 సంవత్సరాలకు రుణం అప్పు చేసింది. అలాగే.. రూ.500 కోట్లు 7.39 శాతం వడ్డీతో 6 సంవత్సరాలకు, మిగిలిన రూ.500 కోట్లు 7.46 శాతంతో 18 సంవత్సరాలకు గాను అప్పు తీసుకుంది. ఈ అప్పుతో.. దేశంలోనే అత్యధికంగా అప్పు తెచ్చిన రాష్ట్రంగా ఏపీ చరిత్రపుటలకెక్కింది. ఈ అప్పు పుట్టిన నేపథ్యంలో.. మంగళవారం సాయంత్రమే నిధులు డ్రా చేసి, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు ప్రభుత్వం పంపనుంది. బుధవారం ఉదయం నుంచి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టనుంది.

నిజానికి.. పెన్షన్లు పంపిణీ చేసేందుకు గాను జగన్ సర్కార్ ఖజానాలో ఇంతకుముందు నిధులు లేవు. అయినప్పటికీ.. ఏప్రిల్ 3వ తారీఖున పెన్షన్లు ఇస్తామని జగన్ సర్కార్ ప్రకటించింది. బ్లూ మీడియాలో కూడా ఈ అంశాన్ని ప్రసారం చేసింది. అందుకోసమే.. ఆఘమేఘాల మీద ఆర్బీఐ వద్దకు వెళ్లి, జగన్ సర్కార్ ఈ అప్పు తీసుకొచ్చింది. వాలంటీర్ల సహకారంతో ఈ పెన్షన్లను పంపిణీ చేద్దామని ప్రయత్నించింది కానీ, వారిని తొలగించడంతో కూటమి పక్షాలపై ఆ నెపాన్ని నెట్టేందుకు ప్రయత్నించింది. అయితే.. ఈ ప్రయత్నం బెడిసికొట్టడంతో తాము పెన్షన్ పంపిణీ చేస్తామని వాయిస్ మెసేజ్‌ల రూపంలో భరోసా కల్పించారు

## సికింద్రాబాద్ ఎంపీగా దానంను గెలిపించడమే మా బాధ్యత

తుక్కుగూడలో ఈనెల 6న కాంగ్రెస్ బహిరంగ సభకు సన్నాహాలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు, మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తుక్కుగూడలో బహిరంగ సభ ఏర్పాట్లపై సమావేశం అయ్యామని.. 10 లక్షల మందిని బహిరంగ సభకు తరలిస్తామని తెలిపారు. సికింద్రాబాద్ ఎంపీగా నాగేందర్‌ను గెలిపించడమే తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. 8న నాంపల్లిలో ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఉంటుందన్నారు.

సికింద్రాబాద్ ఎంపీగా దానంను గెలిపించడమే మా బాధ్యత

రంగారెడ్డి, ఏప్రిల్ 2: తుక్కుగూడలో ఈనెల 6న బహిరంగ సభకు కాంగ్రెస్ సన్నాహాలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్ రెడ్డి (%జవ =వఙుఖష్త్ర =వం౧౧ం%), ఎమ్మెల్యేలు, మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి (%ఙఱఅఱంశ్‌వతీ ఖశీఎa్‌ఱతీవ౧౧ం ఙవఅఇa్‌ఱతీవ౧౧ం%) మాట్లాడుతూ.. తుక్కుగూడలో బహిరంగ సభ ఏర్పాట్లపై సమావేశం అయ్యామని.. 10 లక్షల మందిని బహిరంగ సభకు తరలిస్తామని తెలిపారు. సికింద్రాబాద్ ఎంపీగా నాగేందర్‌ను (%మీూ ఖుఖువ చీ్చుఙవఅతీవ%) గెలిపించడమే తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. 8న నాంపల్లిలో ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఉంటుందన్నారు. బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని.. భువనగిరి, నల్లగొండ ఖచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లో నాగేందర్‌ను కూడా గెలిపిస్తామన్నారు.

బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శించారు. కాంగ్రెస్ 10 ఏండ్లు అధికారంలో లేకున్నా ఈసారి గెలిపామన్నారు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా సికింద్రాబాద్‌ను పట్టించుకోలేదని, అభివృద్ధి చేయలేదని అన్నారు. కిషన్ రెడ్డి మతాల మధ్య గొడవలు పెట్టి గెలవాలని చూస్తున్నారని.. అది సాధ్యం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 40 వేల కోట్లతో మూసీ ప్రాజెక్టును ప్రక్షాళన చేసి అభివృద్ధి చేస్తామన్నారు. కేటీఆర్ కేబుల్ బ్రిడ్జ్ వేసి హైదరాబాద్ అభివృద్ధి అని అంటున్నారని.. హరీష్ రావు మాటలకు అర్థం లేదని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన పాపాలకు వర్షాలు పడటం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు చేశారు.

వలంటీర్లు రాజీనామా చేసి వైసీపీకి వర్క్ చేయండి.. సజ్జలకు ఆ రైట్ లేదు

**పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నా: దానం**

సికింద్రాబాద్ పార్లమెంట్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంచార్జ్‌గా ఉన్నారని.. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి అందరి సహకారం కావాలన్నారు. తుక్కుగూడ సభ విజయవంతం చేయడానికి సమావేశం నిర్వహించినట్లు దానం నాగేందర్ వెల్లడించారు.

## కేసీఆర్‌కు పదేళ్ల తర్వాత రైతులు గుర్తువచ్చారా: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికలు తుక్కుగూడ వేదిక నుంచే కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయి మేనిఫెస్టో విడుదల చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తెలంగాణకు ఇవ్వనున్న ప్రత్యేక నిధులు, అనుమతులను అందులో పొందుపరుస్తామని చెప్పారు. ఏప్రిల్ 6న నిర్వహించనున్న 'జనజాతర' సభ ఏర్పాట్లను మంత్రులు, పార్టీ నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. కోలుకోలేని విధంగా బీఆర్ఎస్ నేతలు ఆర్థిక, సహజ వనరులను దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో కరవు వచ్చిందంటూ ఇటీవల కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 80 వేల పుస్తకాలు చదివిన ఆయనకు వర్షాకాలం, చలికాలం ఎప్పుడొస్తుందో కూడా తెలియదా?అని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు పదేళ్ల తర్వాతైనా రైతులు, వ్యవసాయం గుర్తొచ్చినందుకు, ఇప్పటికైనా పొలం బాట పట్టినందుకు సంతోషమని వ్యాఖ్యానించారు.

# లోక్‌సభ ఎన్నికల్లో కుట్రకు తెరదీసిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు

రంగారెడ్డి: తుక్కుగూడలో ఈనెల 6 వ తేదీన ఏఐసీసీ భారీ బహిరంగ సభకు ప్లాన్ చేసిందని.. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%జవ =వఙుఖష్త్ర =వం౧౧ం%) తెలిపారు. మంగళవారం నాడు తుక్కుగూడ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డితోపాటు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి పరిశీలించారు. సభ ఏర్పాట్లు, ఇతర అంశాలపై సీఎం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవంం%) కు తెలంగాణ కంచుకోట అని నిరూపిస్తామన్నారు. ఈనెల 6 తుక్కుగూడ సభలో ఏఐసీసీ మ్యానిఫెస్టో విడుదల చేస్తామని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే...రాష్ట్రానికి జరిగే మేలును ఈ సభ ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఈ సభలో మహిళలకు ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేస్తామన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని తెలిపారు.లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ రావడంతో పథకాలకు కొంతరాయం కలిగిందని చెప్పారు. ఎన్నికల తర్వాత మిగతా హామీలను అమలు చేస్తామని అన్నారు.

**బీజేపీ అకృత్యాలను అడ్డుకోవడం ప్రాంతీయ పార్టీల వల్ల కాదు: కడియం శ్రీహరి**

పదేళ్ల తర్వాత అయినా మాజీ సీఎం కేసీఆర్ (%ఖజ=%) పొలం బాట పట్టడం సంతోషమని చెప్పారు. అధికారం కోల్పోయినందుకు , కూతురు జైలుకు పోయినందుకు కేసీఆర్‌ని చూస్తుంటే జాలి కలుగుతుందని అన్నారు. కేసీఆర్‌కు ఏ సీజన్ ఎప్పుడు వస్తుందో తెలియదా అని ప్రశ్నించారు. కేసీఆర్ పాపాలతోనే ఈ కరువు పరిస్థితులు వచ్చాయని చెప్పారు. కేసీఆర్ పాపాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఖాతాలో రాయదలుస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు వేయడానికి 10 నెలల సమయం తీసుకుందని చెప్పారు. 65 లక్షల రైతుల ఖాతాలో రైతు బంధు వేశామని.. మిగిలింది 4 లక్షల రైతులేనని ఎన్నికల అయిపోగానే వీరికి కూడా వేస్తామని అన్నారు.

**కల్వకుంట్ల కుటుంబాన్ని వెంటాడుతున్న అరెస్టులు!**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని అన్నారు. కేసీఆర్ మొన్నటి పర్యటనలో జనరేటర్‌తో ప్రెస్ మీట్ పెట్టి విద్యుత్ పోయిందని తమ ప్రభుత్వంపై నిందలు వేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వంలో తాము ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తే తమను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారనీ.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసీఆర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాము తలుచుకుంటే కేసీఆర్ బయటకు వెళ్లాడ అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఖాతాలో రూ. 1500 కోట్లు ఉన్నాయని.. రైతులకు ఓ రూ.100 కోట్లు సహాయం చేయొచ్చు కదా అని చెప్పారు. ఎన్నికల కోసమే కేసీఆర్ ఈ యాత్ర చేపట్టారని అన్నారు.

ఆయన మంచి సలహాలు, సూచనలు ఇస్తే.. న్యాయమైనవి అయితే అమలు చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేశామన్నారు. తాము ఢిల్లీ వెళ్లిన ప్రతీ సారి తెలంగాణ హక్కులు సాధిస్తున్నామన్నారు. కేసీఆర్ కుటుంబం దోపిడీ నుంచి రాష్ట్రాన్ని కాపాడి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని అన్నారు. కేసీఆర్ పాపాల వల్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు పారిపోతున్నారని అన్నారు. ఆ పార్టీ నేతలను కాపాడుకోవడానికి కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ చెల్లని వెయ్యి రూపాయల నోటని ఎద్దేవా చేశారు. జూన్ 9వ తేదీ తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. ఆ రోజే ఢిల్లీ రాంలీలా మైదానంలో ఇండియా కూటమి ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్‌లో కొత్త పథకాలను అమలు చేయరాదని వివరించారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని పథకాలను రాష్ట్రంలో అమలు చేసేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్ని సమస్యలు ఉన్నాయని నీళ్లు ఎత్తిపోయడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. వేసవిలో నీటి సమస్యలు రాకుండా పరిష్కరిస్తామని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని. ఈరెండు పార్టీలు లోక్‌సభ ఎన్నికల్లో కుట్రకు తెరదీశాయని అన్నారు.. చనిపోయిన రైతుల వివరాలు ఇచ్చేందుకు కేసీఆర్‌కు 48 గంటల సమయం ఇస్తున్నానని అన్నారు. ఆ వివరాలు ఇస్తే ఎన్నికల కోడ్ ముగియగానే రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## అన్నపూర్ణ మన తెలంగాణ దక్షిణాదికి మనమే ఆసరా



- పలు రాష్ట్రాల్లో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు
- తెలంగాణ బియ్యానికి పెరిగిన డిమాండ్
- కేరళ, కర్నాటకు ఇక్కడి నుంచే ఎగుమతి
- కేరళ నుంచి 2లక్షల టన్నుల బియ్యానికి ఆర్డర్
- బియ్యం కావాలని కన్నడ ప్రభుత్వం నుంచి రిక్వెస్ట్
- వర్షాభావ పరిస్థితుల్లోనూ లక్ష్యం మేరకు సాగైన వరి
- యాసంగి సీజన్‌లోనూ ఆదుకోనున్న వరి పంట
- సీఎంఆర్‌లో జాప్యంతో తలెత్తిన ఇబ్బందులు
- బహిరంగ మార్కెట్‌కు తరలిస్తున్న మిల్లర్లు
- పౌరసరఫరాల శాఖ అధికారుల చర్యలు
- కఠిన చర్యలుంటాయని సీరియస్ హెచ్చరికలు
- మిల్లర్ల నుంచి తిరిగి చేరుతున్న బియ్యం

హైదరాబాద్, : ఈ ఏడాది పలు రాష్ట్రాల్లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులతో తెలంగాణ బియ్యానికి డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో దక్షిణాదిలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవలేదు. మరీ ముఖ్యంగా వర్షాకాలంలో పలు రాష్ట్రాల్లో ఆశించిన స్థాయిలో వరి పంట సాగు కాలేదు. ఈ ఏడాది తెలంగాణలోనూ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవనప్పటికీ వానాకాలం సీజన్‌లో లక్ష్యం మేరకు 60 లక్షల ఎకరాల్లో వరి పంట సాగయ్యింది. ఇక.. ఈ యాసంగిలోనే దాదాపు 10 లక్షల మేర తక్కువగా 50 లక్షల ఎకరాల్లో వరి పంట సాగైనట్టు తెలుస్తోంది. దీంతో రాష్ట్ర అవసరాలకు సరిపోను మిగులు బియ్యం అందుబాటులో ఉండటంతో దక్షిణాది రాష్ట్రాలు తెలంగాణ నుంచి బియ్యం కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నాయి.

### తెలంగాణ బియ్యానికి పెరిగిన డిమాండ్..

కొద్ది రోజులుగా తెలంగాణ బియ్యానికి డిమాండ్ భారీగా పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్రం నుంచి దక్షిణ భారత్‌లోని ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎక్కువగా ఎగుమతి కానుందని పౌరసరఫరాలశాఖ ఉన్నతాధికారులు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో దుర్భిక్షం నెలకొనగా, కర్నాటకలోని చాలా ప్రాంతాలు కరవు పరిస్థితులను ఎదుర్కొంటు-న్నాయి. ఈ రెండు రాష్ట్రాలకు నెలకు 4 లక్షల టన్నుల బియ్యాన్ని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) సరఫరా చేస్తోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ఇంకా ఎక్కువగానే సరఫరా చేయాల్సి ఉంటుందని పౌరసరఫరాలశాఖ, ఎఫ్‌సీఐ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### మిల్లింగ్‌లో జాప్యం.. అందుకే ఆలస్యం

2015–16కు ముందు ఎఫ్‌సీఐ ధాన్యం కొనుగోలు చేసేది. అయితే.. 2015–16 నుంచి ధాన్యం సేకరణను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతుండడంతో పౌరసరఫరాలశాఖ ప్రాధాన్యం పెరిగింది. రైతుల నుంచి ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించి మిల్లర్లకు ఇస్తే "%మిల్లర్లు మరాడించి సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)ను తిరిగి ఎఫ్‌సీఐకి అప్పజెప్పాలి. ఆరు నెలల క్రితం వరకు మిల్లర్లు బియ్యాన్ని పూర్తిగా ఇవ్వకపోవడం, ధాన్యాన్ని బహిరంగమార్కెట్‌లో అమ్ముకోవడంతో తీవ్ర జాప్యం నెలకొంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కమిషనర్ డీఎస్ చౌహాన్ కఠినంగా వ్యవహరిస్తుండడంతో వానాకాలం సీజన్ బియ్యం పూర్తిగా మిల్లర్ల నుంచి తిరిగొస్తుంది. మరోవైపు ప్రస్తుత యాసంగిలో ధాన్యం సేకరణకు, మిల్లర్ల నుంచి పూర్తిస్థాయిలో బియ్యాన్ని తిరిగి తీసుకునేందుకు పౌరసరఫరాల సంస్థ ఏర్పాట్లు– చేసి ఉంచింది. బియ్యం అందిన వెంటనే, అందుకు సంబంధించిన పైకాన్ని జాప్యం చేయకుండా చెల్లించేందుకు ఎఫ్‌సీఐ కూడా అంగీకరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పౌరసరఫరాలశాఖ సేకరించిన బియ్యాన్ని ఎప్పటికప్పుడు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు ప్రాధాన్యం ఇస్తోంది.

**కేరళకు 2లక్షల టన్నుల తెలంగాణ బియ్యం**

కేరళ రాష్ట్రానికి తెలంగాణ నుంచి బియ్యం ఎగుమతి జరగనుంది. దాదాపు 2లక్షల టన్నులకు పైగా కేరళకు బియ్యాన్ని పంపించేందుకు పౌరసరఫరాలశాఖ చర్యలు చేపడుతోంది. ముందుగా మలయాళ రాష్ట్రానికి వెయ్యి టన్నుల బియ్యాన్ని పంపించాలని అధికారులు నిర్ణయించారు. తెలంగాణ నుంచి బియ్యం కోసం కేరళ అధికారులు ఇప్పటికే పౌరసరఫరాలశాఖ ఉన్నతాధికారులతో సంప్రదింపులు పూర్తి చేశారు.

## మాస్?కా దాస్? మల్లన్న! : మల్కాజిగిరిలో బీజేపీతోనే ఫైట్

మేడ్చల్ (ప్రతినిధి ) మల్కాజిగిరి లోక్‌సభ మనకు పోటీ కాంగ్రెస్‌తో కాదని. బీజేపీతోనే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను మళ్లీ జరగనివ్వొద్దని సూచించారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో ప్రసంగిస్తూ.. "మేడ్చల్ అంటనే మాస్.. మల్లన్న.. మరి మాస్.. కేతక్కు కూడా సూపర్. ఆమె మాట్లాడుతుంటే మరింత వినబుద్ది అవుతుంది. ఆమె మాట్లాడిన తర్వాత మాట్లాడాలంటే యాటకూర తిన్నాక తోటకూర తిన్నట్లు ఉంటది. మల్లా రెడ్డి మేడ్చల్‌కే పరిమితం కాకుండా.. రాష్ట్రమంతా తిరగాలి. మిగతా నియోజకవర్గాల్లో కూడా ఆయన గొంతు అవసరం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

**కమిట్ ఉన్న లీడర్ మల్లారెడ్డి**

మల్లారెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందించి ఎన్నో రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు కెటిఆర్ . ఆయన నియోజకవర్గంలో 10 మున్సిపాలిటీలు ఉంటే అన్నింటికి అన్ని గెలిచారని ప్రశంసించారు. అయితే గెలిచింది మల్లారెడ్డి అంటున్నారు కానీ గెలిపించింది మీరు అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు"%" మీరు కష్టపడితేనే 10కి 10 గెలిచామని,. ఎంతో కమిట్ మెంట్ ఉంటేనే ఇది సాధ్యమైందన్నారు. . మేడ్చల్‌లో బీఆర్ఎస్ బలమేందో తెలిసిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌తో పోటీ లేదు..**

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సామాజిక సేవలు చేస్తూ మల్కాజిగిరి పార్లమెంట్‌లో ప్రజలతో కలిసి మెలిసి ఉన్నారన్నారు.. బ్రహ్మాండంగా ఆయనకు సేవాగుణం ఉందని, అందుకే వారిని కేసీఆర్ పిలిచి ఆశీర్వదించి అభ్యర్థిగా ప్రకటించారన్నారు. . మనకు కాంగ్రెస్‌తో పోటీ లేదని, . కేవలం డమ్మీ అభ్యర్థిని మన ప్రాంతంతో సంబంధం లేని వ్యక్తిని నిలబెట్టారన్నారు. . చేవెళ్లలో రిజెక్ట్ చేస్తే ఇక్కడ బలవంతంగా నిలబెట్టారన్నారు

# భరోసా ఇచ్చేందుకే రైతు దీక్ష .బండి సంజయ్

ఉమ్మడి కరీంనగర్: కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో రైతులతో కలిసి బండి సంజయ్ 'రైతు దీక్ష' చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.

కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తానన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు"%"రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదని, పంట నష్టపోయిన రైతులకు పరిహారంలో జాప్యమెందుకని నిలదీశారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టడంతో రైతులకు భరోసా ఇచ్చేందుకే 'రైతు దీక్ష' చేపట్టినట్లు చెప్పారు..అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చేతులెత్తేసిందన్నారు. వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ ఏమైంది? అని ప్రశ్నించారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనాయని వెంటనే బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు తీసుకురాలేదన్నారు. చేతికందిన పంట నీళ్లపాలైందన్నారు. అకాల వర్షాలకు రాలిపోయిన మామిడి పిందెలను, రాలిన వడ్ల కంకులను మీడియా ముందు చూపించారు సాగునీరు లేక పంట ఎండిపోయి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదు? తక్షణమే ఎకరాకు రూ.10 వేల సాయం ప్రకటించిన ప్రభుత్వం ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేస్తోందన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నారని, రూ.10 వేల సాయం సరిపోదని, తక్షణమే ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాల్సిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా తక్షణమే వడ్ల కొనుగోలు చేయాలనని డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**- దళారులను నమ్మి తక్కువ ధరకు అమ్ముకోవద్దు**

**-అసిస్టెంట్ రిజిస్ట్రార్ శంకర్ నాయక్**

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని అసిస్టెంట్ రిజిస్ట్రార్ శంకర్ నాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని పెంబర్తి గ్రామ పంచాయితీపరిధిలోప్యాక్స్ (పి.ఎ.సి.ఎస్)ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర,దళారీ వ్యవస్థ నిర్మూలనకు గ్రామాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు.గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి

నష్టపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని

సూచించారు.గ్రేడు ఏ ధాన్యానికి రూ.2203/-,సాధారణ ధాన్యానికి రూ.2183/- మద్ధతుధరను ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.ధాన్యానికి మద్దతు ధర పలకాలంటే

నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు.రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చేటప్పుడు

పూర్తిగా ఎండబెట్టి,మట్టిపెల్లలు, తేమ లేకుండా చూసుకోవాలన్నారు.రైతుల మేలు

కోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని,ఇట్టి కేంద్రా

లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి.ఇ.ఓ రామ్ మోహన్,రాజి రెడ్డి,హామాలీలు నరసింహులు,శానబోయిన నగేష్,శ్రీకాంత్,వీరస్వామి,సిద్దులు,రైతులు పాల్గొన్నారు.

## వైష్ణవి కళాశాల ప్రిన్సిపల్ మల్లేశం జన్మదిన వేడుకలు




యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పరిధిలోని కిసాన్ నగర్ లో శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం జన్మదిన సందర్భంగా మంగళవారం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ రఫీ,జిల్లా కోశాధికారి బైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ లీక్ తో ఇల్లు దగ్ధం



ప్రజా గొంతుక ఏప్రిల్ 2 దేవరకొండ ప్రతినిధి
సిరందాసు వెంకటేశ్వర్లు నల్గొండ జిల్లా దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప కాలనీకి చెందిన కేతావత్ నిమ్మలాల్ జ్యోతి ఇల్లు మంగళవారం ఉదయం గ్యాస్ లీ కు తో పూర్తిగా దగ్ధమైంది. ఫైర్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. గ్యాస్ను తీసుకొచ్చి బయట పెట్టడం జరిగినప్పుడు కుటుంబ సభ్యులు బయటకు పరిగెత్తడంతో ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు. నూతనంగా ఫిబ్రవరిలోనే గృహప్రవేశం చేసినామని చెప్పారు. సుమారుగా 20 లక్షలు వరకు నష్టం వాటిల్లిందని యజమాని తెలిపారు...

# సర్వ జనహితం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి

**- గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్**

**-పెంబర్తి లో ఘనంగా పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి వేడుకలు**

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

సర్వ జనహితం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి అని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ అన్నారు.మంగళవారం బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతి వేడుకలను మండలంలోని పెంబర్తి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మాట్లడుతూ పెంబర్తి లో మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు స్వతహాగా మొట్ట మొదటి సర్వాయి పాపన్న విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం పెంబర్తి గ్రామానికి గర్వ కారణం అని,మరుగున పడిన సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను బారాస ప్రభుత్వం గుర్తించి వర్ధంతి,జయంతి కార్యక్రమాలను అధికారికంగా గుర్తించడం తో పాటు,శిధిలావస్థలో ఉన్న ఖిలాషాపూర్ కోట పునః నిర్మాణం తో పాఠ్యాంశాల్లో పాపన్న చరిత్రను, గొప్పతనాన్ని ప్రశ్నావళి రూపంలో తీసుకురావడం తో వారి చరిత్రను ప్రతి ఒక్కరికీ తెలియజేయడం జరిగిందన్నారు.అలాగే 11 సంవత్సరాల కిందట మరుగున పడిన సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర పెంబర్తి పురుడు పోసిందని,గ్రామస్తుల సహకారంతో ప్రతి ఒక్కరికీ సర్వాయి పాపన్న చరిత్రను తెలిసేలా పుస్తకాల ఆవిష్కరణ ద్వారా,వ్యాసాల ద్వారా ప్రతి వ్యక్తికి చేరేలా చేస్తున్నానన్నారు.సర్వాయి పాపన్న ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకం కాదని,అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగటం,మేమెంతో మాకంత వాటా అనే నినాదంతో బీసీ,ఎస్సీ,ఎస్టీ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా సర్వాయి పాపన్న స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్తామన్నారు.

**తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి,ధీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్........**

తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి,ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని,సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి



చరిత్రలో నిలిచిపోతుందని పెంబర్తి గ్రామ ప్రముఖులు అన్నారు.సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా వారి కృషిని,పోషించిన చారిత్రక పాత్రను స్మరించుకున్నారు.కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో

భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో

ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప

విషయమన్నారు.విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకున్నారు. పాపన్నగౌడ్ ఆశయాలతో ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గౌడ ఐక్య సాధన సమితి గౌరవ అధ్యక్షుడు అంబాల ఆంజనేయులు గౌడ్,మాజీ మార్కెట్ ఛైర్మన్ బాల్దె సిద్దిలింగం,గోదల వంశిదర్ రెడ్డి,నక్క కృష్ణ,మెరుగు రాజు,బైరు మహేందర్,నీర్మాల రత్నం,బైరగొని యాదగిరి గౌడ్,పెంబర్తి గౌడ సంఘం అధ్యక్షుడు బాలరాజు గౌడ్, అంబాల సంపత్,దుర్గేశ్,దుర్గాచలం,సోమ నరసింహ చారి,అంబాల శంకర్, మేకల ఐల మల్లేశం,కొండబోయిన రాజు,సంకటి యాదగిరి,అంబాల శ్రీనివాస్,అయిల రాజు,ఆత్మకూరి భాను,సంకటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కలిగి ఉన్న కుటుంబాలు ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకోవాలి

**-ఎండాకాలంలో పని దొరకగా ఇబ్బంది పడే నిరుపేద కూలీలకు, కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ఒక గొప్ప వరం లాంటిది**

ప్రజా గొంతుక ఏప్రిల్ 2 దేవరకొండ ప్రతినిధి
శరందాసు వెంకటేశ్వర్లు జిల్లా నల్గొండ

జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్

ఈరోజు మర్రిచెట్టుతండా గ్రామపంచాయతీ లో జాబ్ కార్డు పొందిన రైతులు కూలీలు అందరితో కలిసి రైతుల పొలంలో భూమి అభివృద్ధి పనులు, రాళ్లు వెరీ చదును చేసే పనిలో మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ వారితో కలిసి ఉపాధి హామీ పని చేయడం జరిగింది..

వారు మాట్లాడుతూ ఎండాకాలంలో పని దొరకక చాలా ఇబ్బంది పడే నిరుపేద కుటుంబాలకు మరియు గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ పథకం ఒక గొప్ప వరం లాంటిది,మరియు రైతులకు కూడా వారి పొలంలో భూమి చదును చేసి మరియు రాళ్లు ఏరువేత చేయడం వల్ల వారికి పంటలు వేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని వారు సూచించారు, మరియు ఎండాకాలం దృశ్య ఉపాధి హామీ కూలీకి వచ్చే వారికి నీటి సదుపాయం మరియు ఎండ తీవ్రతను నుండి కాపాడేందుకు టెంట్లను ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి సూచించడం జరిగింది.. మరియు జాబ్ కార్డు పొందని వారు తమ ఆధార్,బ్యాంకు ఖాతా ను సంబంధిత అధికారులను అందచేయాలని వారు సూచించడం జరిగింది.

ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కీర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ సక్య, మెట్ జబ్బర్, గ్రామస్తులు బిచ్య నాయక్, సుఖ్య, నార్య, లక్ష్మ, లఖ్య, ఉపాధి హామీ



కూలీలు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ బిక్షేశ్వర ఆలయంలో ఘనంగా ముగిసిన ఎక్కాహం

**-అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు**

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 2

మంథని పట్టణంలోని తమ్మి చేరు కట్ట వీధిలో గల శ్రీ బిక్షేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఎక్కహం కార్యక్రమం ఘనంగా ముగిసింది. మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఎక్కహం ( భజన ) కార్యక్రమం మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు ముగిసింది. 24 గంటల పాటు నిరవధికంగా జరిగిన ఈ భజన కార్యక్రమంలో మంథని పట్టణంలోని అన్ని వాడలకు చెందిన భక్తులు పాలీల వారిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దక్షిణ భారతదేశంలోనే పశ్చిమ ముఖ ద్వారం కలిగిన ఏకైక దేవాలయం మంథనిలో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంది. మంథనిలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ దేవాలయంలో ప్రతినిత్యం వందలాది మంది భక్తులు అభిషేకం చేయించుకుంటున్నడం విశేషం. బుధవారం ఈ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశేషాలు భక్తులు పాల్గొన్నారు. పాల్గున మాసంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో శ్రేయస్కరమని కార్యక్రమ నిర్వాహకులు కొత్త శ్రీనివాస్, ఒల్లాల విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలోని శివలింగాన్ని ఆలయ పూజారి పల్లి సంజీవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు మహావాది శివలు అందంగా అలంకరించారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 2 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని దాసి రెడ్డి గూడెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజన వీరుడు సర్వాయి పాపన్న రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన వీరుడతను. దళిత, బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామన్య బహుజన వీరుడు అని అన్నారు. సర్వాయి పాపన్న

361 ఏళ్ల క్రితమే గోల్కొండ కోటపై జెండా ఎగర వేశాడు అని, రఘునాథపల్లి మండం ఖిలాషాపూర్ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిక్షపతి గౌడ్( పెద్ద గౌడ్),దంతురి దుర్గయ్య గౌడ్, బిజెపి భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి గౌడ్, కాటం గణేష్ గౌడ్ బాలగోని మల్లయ్య



గౌడ్, దంతూరి యాదయ్య గౌడ్, గోద అచ్చయ్య గౌడ్, బాలగోని బిక్షపతి గౌడ్, దంతూరి శంకరయ్య గౌడ్, బాలగోని మధు గౌడ్, దంతూరి పరమేష్ గౌడ్, బోడిగే యాదయ్య గౌడ్, బొదిగే కృష్ణ స్వామి గౌడ్, దంతూరి నాగేష్ గౌడ్, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఆ విషయంలో చిల్లర ప్రచారం చేస్తున్నారు: భట్టివిక్రమార్క

జిల్లా నారాయణపేట:- ప్రజా గొంతుక ప్రతినిధి //మక్తల్//

ఢిల్లీ: తెలంగాణ ప్రజలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మోయలేని భారం మోపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం నాడు ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ చెప్పేవన్నీ కట్టు కథలేనని అన్నారు. జనరేటర్ పవర్‌తో నిన్నటి సభలో కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టి మధ్యలో కరెంట్ పోయిందని చిల్లర ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పర్యావరణ అనుమతులను ఎన్జీటీ రద్దు చేసినా కేసీఆర్ పట్టించుకోలేదని మండిపడ్డారు.ఇంగిత జ్ఞానం లేకుండా ప్రజలను కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు వేల మెగావాట్ల పవర్ తెలంగాణకు ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉందని చెప్పారు.

2400 మెగావాట్ల పీపీఏ అగ్రిమెంట్లు చేసుకోకుండా కేసీఆర్ కుట్ర చేశారని మండిపడ్డారు. ఆయన పాపం వల్లే ఎన్టీపీసీ రాష్ట్రానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నేతలు లాభం కోసం కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీపీసీ వల్ల కరెంట్ యూనిట్‌కు 9 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఆసంస్థకు లక్ష పదివేల కోట్ల రూపాయలను గత కేసీఆర్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ పర్యటనకు వస్తున్నామని చెప్పారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను పూర్తి చేశామని గుర్తుచేశారు. కేసీఆర్ లాగా ప్రధానమంత్రి కావడానికి పది రోజులు ఇక్కడే ఉండి కుట్రలు చేయలేదన్నారు. తాము ఇతరులతో చర్చలు జరపలేదన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం కాల్వల్లోకి కేసీఆర్ నీరు వదిలారన్నారు.

ఇప్పటికే తాము ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని, కరెంట్‌ను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. 2019 లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే మొదటి నెల ఉద్యోగులకు జీతాలు ఇచ్చిందని... తాము వచ్చిన తర్వాత ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామని చెప్పారు. రూ. 40 వేల



కోట్ల పెండింగ్ బిల్లులను పెడితే అవి కూడా ఇచ్చుకుంటూ వచ్చామన్నారు. రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 ఉచిత విద్యుత్ ఇచ్చామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను ఇచ్చామని చెప్పారు. 5 ఏళ్లలో మహిళలకు వడ్డీలేని లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. పంట నష్టం జరిగిన వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ వచ్చాకే వర్షాలు రావడం లేదని కేసీఆర్ అంటున్నారని... జూన్‌లో ప్రభుత్వం బీఆర్ఎస్‌ది కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న దగ్గరి నుంచే వర్షాలు రావట్లేదన్నారు. రిజర్వాయర్‌లో ఎక్కడ నీళ్లు లేకున్నా అది కేసీఆర్ పుణ్యమేనని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకోకపోవడం వల్లే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరంలో నీళ్లు లేకుండా కేసీఆర్ చేశారని భట్టివిక్రమార్క మండిపడ్డారు..

# రైతుల పేరిట రాజకీయలు చేస్తున్న కేసీఆర్

జిల్లా నారాయణపేట ప్రజా గొంతుక ప్రతినిధి //మక్తల్//

మాజీ సర్పంచ్ జి.రవీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

ప్రకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రత ఉండటం వల్ల నీరు సరిపోక వర్షాలు కురవక పంట నష్టం జరిగితే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బి ఆర్ ఎస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు అధికారంలో ఉన్న 10 సంవత్సరాలపాటు రైతులను పట్టించుకోనీ కె సి ఆర్ ఎం పీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నాడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీఠం వేస్తుంది కాలేశ్వరం ప్రాజెక్టులో మూడు పిల్లర్లు కుంగిపోయి ఉనికి ప్రమాదం ఏర్పడిందని ఈ పాపం గత ప్రభుత్వానిధి కాదా అని ప్రశ్నించారు రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి మార్చ్ మాసాలలో వినియోగించిన కరెంటు కంటే ఎనిమిది శాతం అధికంగా కరెంటు కొనుగోలు చేసి మరి సరఫరా చేస్తుంది కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి విద్యుత్ కొరతలు లేవని టిఆర్ఎస్ నాయకులు అసంతృప్తి ప్రచారాలు చేస్తున్నారు



ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు హెచ్చరించారు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం అని అన్నారు

# ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి

-మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి పురస్కరించుకొని మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే కృష్ణయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. తర్వాత పాపన్న గౌడ్ విగ్రహం దగ్గర పలువురు ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూయించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడని కొనియాడారు.బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి, దొరల అరాచకాలను, మొగలాయి దౌర్జన్యాలను, ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన గొప్ప వీరుడు పాపన్న గౌడ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్,శివకుమార్ గౌడ్, విజయ్ గౌడ్, రజక సంఘం జిల్లా కార్యదర్శి మొత్కూర్ వెంకటేష్,దళిత సంఘాల నాయకులు



వెంకట్ రాములు, జోగు రామచంద్రయ్య గౌడ్, రాములు,లింగంగారి రాములు, బైరం భీమయ్య గౌడ, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యం వల్లే చంద్రాయ పాలెం ఘటన

సీ.పీ.ఐ. (ఎం.ఎల్) జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర రావు.

ప్రజా గొంతుక న్యూస్ /ప్రతినిధి ఇరుగు పుల్లారావు

చంద్రాయపాలెం భూ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ వైఫల్యం వల్లే పోలీసులపై దాడి ఘటన జరిగిందని సీ.పీ.ఐ. (ఎం.ఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. అనుకోని సంఘటనను సాకుగా తీసుకొని గ్రామాల్లో పోలీసులు దౌర్జన్యం చేసి ఆదివాసీలను చిత్రహింసలకు గురిచేసి జైళ్ళల్లో నిర్బంధించడం అన్యాయం అన్నారు. సత్తుపల్లి లోని నీలం రామచంద్రయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులపై దాడి ఘటన ఏకపక్షంగా జరగలేదని, సత్తుపల్లి సీ.ఐ ఓ గిరిజన యువకుని వద్ద ఉన్న సెల్ ఫోన్ ని లాక్కొని గల్లా పట్టుకొని అరెస్ట్ చేసే ప్రయత్నం చేయడం వల్లనే పోలీసుల పట్ల అనుమానం వచ్చిందని, దీంతో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించరనే అనుమానం తమకు కలగడం వల్లే దాడికి ప్రయత్నం చేసినట్లు గిరిజనులు తమకు వెల్లడి చేశారని ఆయన పేర్కొన్నారు. ఘర్షణ జరిగే వాతావరణం ఉన్న సందర్భంలో తీసుకునే జాగ్రత్తలు పోలీసులు తీసుకోలేదని అందువల్లే ఇటువంటి ఘటన జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, బాసారం ప్రాంతాలలో పేద గిరిజనులు సాగు చేసుకుంటున్న వేలాది ఎకరాల రెవెన్యూ భూములకు పట్టాలివ్వకుండా ఫారెస్ట్ లో కలుపుకోవడం వల్లే ఇటువంటి సమస్యలు ఏర్పడుతున్నాయని వారు అన్నారు. కోనేరు రంగారావు సిఫారసులు ప్రకారం కూడా 60 లక్షల ఎకరాల భూములు ఫారెస్ట్ లో కలిసి ఉన్నట్లు వెల్లడైందన్నారు. ఆదివాసీలు సాగుచేసుకుంటున్న 16 లక్షలు ఎకరాలకు అటవీ




హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం నాలుగున్నర లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలిచ్చి కే.సీ.ఆర్ ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గంట శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్, డివిజన్ నాయకులు కోర్స వెంకటేష్, మండల నాయకులు నడికుదురు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ శాసనసభ్యుల సమావేశం లో తెల్లం





ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందులో మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరరావు ని స్వాగతం పలికిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ .అనంతరం పార్లమెంట్ నియోజకవర్గ శాసనసభ్యులతో సమావేశం అయ్యారు.అనూహ్యంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వ్యవహారం చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశంలో ప్రత్యక్షమయ్యారు. గతకొన్ని రోజులుగా వెంకట్రావు కాంగ్రెసులో చేరుతాడని వార్తలు వినిపించాయి. ఆ వార్తలకు ఆజ్యం పోసేలా ఆయన ఇవాళ మంత్రి తుమ్మల నిర్వహించిన సమావేశంలో పాల్గొనడంతో చేరిక దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది.

ఈ సమావేశంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ,మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు,భద్రాద్రి కొత్తగూడెం డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య గారు,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య శాఖ పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ గా ఎన్నికైన పోతరవేని క్రాంతి కుమార్ ని ఘనంగా సన్మానించి బోయిన్ పేట్ ముదిరాజ్ సంఘం నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 2

ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డిప్యూటీ రిజిస్టర్ బి. రామ్మోహన్ ఎన్నికల అధికారి సమక్షంలో జరిగిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పెద్దపల్లి జిల్లా బాడీ ఎన్నికల్లో జిల్లా డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పోతరవేని క్రాంతి కుమార్ ను మంథని మున్సిపల్ బోయిన్ పేట్ చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ మాట్లాడుతూ మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారాలకు మత్స్య శాఖ సహకార సంఘాల అభివృద్ధి కి ఎల్లవేళలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

అలాగే గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి యేడాది చాలా ఆలస్యంగా నాసిరకం చేప పిల్లల పంపిణీ చేసేది అందువల్ల జూలై లో వేయాల్సిన చేప పిల్లలు అక్టోబర్ నవంబర్ లో చెరువులో వేయడం వలన చేప పిల్లల ఎదుగుదల లేక మత్స్య కారులు చాలా నష్టపోయేవారు అందువలన ఇప్పుడు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య కారుల గురించి అలోచించి తగిన సమయంలో నగదు రూపేణ అందిస్తే మత్స్యకారులకు ఉపయోగదాయకంగా ఉంటుంది అని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పోతరవేని లక్ష్మిరాజం, సబ్బని సమ్మయ్య,పోలు కనక రాజు,కుంట బద్రి,పోలు శివ,గుండా రాజు,బొజ్జ శ్రీను,బయ్య లింగయ్య, సబ్బని శంకర్ మరియు ముదిరాజ్ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన యువత చేయూత సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి డిండి

యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహాయం చేయాలన్న దృఢ సంకల్పంతో 22 మంది గ్రూప్ సభ్యులుగా ఏర్పడి చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబాలకు పెద్దదిక్కుగా నిలబడుతున్న యువత చేయూత సభ్యులు



సోమవారం కొప్పు భాగ్యమ్మ చనిపోవడంతో ఆ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువత చేయూత సభ్యులు

పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్,ఏటి కృష్ణ, జబ్బు శ్రీశైలం,నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్,అబ్దుల్ ఖయ్యుమ్,నూనె జనార్దన్, కొంపల్లి వేణుగోపాల్,కొట్ర మధు,దుబ్బ రవి,గౌస్ ఎండి మెడికల్,గుర్రం శేఖర్,కటికర్ల లింగమయ్య వార్త,అవుట మల్లేష్, మునగపాటి శ్రీను,చింతపల్లి నరేష్,బికుమాండ్ల రంగయ్య,నూకం అంజనేయులు,బోల్లే శైలెష్,శ్రీపతి రావు,రమేష్ గోల్డ్,సింగజోగి శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవాసదనము నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు





కొండపల్లి వాస్తవ్యులు కీర్తిశేషులు బాబు రాజేంద్రప్రసాద్ వారి సతీమణి కీర్తిశేషులు భాగ్యమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా వారి కుమారుడు బి . విజయ్ కోడలు వాణి మనుమడు శామ్యూల్ సిసిల్ మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు. బాబు రాజేంద్రప్రసాద్ భాగ్యమ్మ మీ పవిత్ర ఆత్మలకు విశ్రాంతి కలగాలని మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము.

విజయ్ వాణి శామ్యూల్ సిసిల్ మీ తల్లిదండ్రులకు జ్ఞాపకము చేసుకుంటూ మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

## దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే




ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెంకట్ తండ మరియు అప్పల్ రావుపేట గ్రామం ఆవుసల తండ దుర్గమ్మ గుడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముక్కులు చెల్లించిన అనంతరం వారు మాట్లాడుతూ వెంకట్ తండా హౌస్ ల తండ గ్రామ ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని తల్లిని వేడుకున్నారు , ఈ కార్యక్రమంలో నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, టిపిసిసి సభ్యులు పెండం రామానంద్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ , ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, ఈ దునూరి సాయి కృష్ణ, రావుల మహిపాల్ రెడ్డి ,ఇల్లా రవి ,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, పెద్ద కోర్పోల్ ఎంపీటీసీ కర్ర సుకన్య చెన్నారెడ్డి, వరంగల్ జిల్లా యూత్ మరియు ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బండి శివకుమార్, బోడ శ్రీకాంత్ నాయక్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వెంకట్ తండా: మరియు అప్పల్ రావుపేట్ గ్రామ నాయకులు ఉడుగుల అశోక్ వీరు సంతోష్ వెంకటేశ్వర్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పని రమేష్, భీమన్న నాయక్, మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న, గ్రామ నాయకులు జంపాల శీను, బొడ్డుపల్లి యాదగిరి, దయ్యాల ఐలయ్య, పడాలి రవి, మండే కుమారస్వామి, కమలాకర్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘన నివాళులు అర్పించిన డా.కోట రాంబాబు.






ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

ఎర్రుపాలెం మండల కేంద్రంలో యం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు దేవరకొండ వెంకటేశ్వర్లు అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి పార్థివదేహాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు సందర్శించి నివాళులు అర్పించారు. వారి మృతి యం ఆర్ పి ఎస్ కు తీరని లోటు అని వారితో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి మృతికి గల వివరాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని వారిని ఓదార్చారు. వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాంబాబు వెంట డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, బొబ్బిల్లపాటి బాబూరావు, కూరపాటి సునీల్, రాజీవ్ గాంధీ, గుడేటి బాబూరావు, దేవరకొండ చిరంజీవి, శ్రీనివాసరావు, గ్రామీణ వైద్యులు మేకల రమేష్, తక్కెళ్లపాటి వెంకటేశ్వర్లు, వరప్రసాద్, కిషోర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు




ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ప్రముఖ వన ప్రేమికుడు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మరియు జీవ వైవిధ్య అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య దీక్షకుంట గ్రామంలోనీ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ,గౌడ సంఘం అధ్యక్షులు పులి నవీన్ గౌడ్, చేతుల మీదుగా మర్రి మొక్క నటించారు, అనంతరం వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ ఈ రోజు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వారి విగ్రహం వద్ద నాటిన మర్రి మొక్క భావితరాలకు వటవృక్షంగా పెరిగి మానవాళి ప్రాణకోటి జీవులకు గాలి నీడ నిస్తుందని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచాలన్నారు. భారతమాత ముద్దుబిడ్డ తెలంగాణ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు. మొగులాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణన సాధన కోసం పోరాడిన వీరుడనీ కొనియాడారు ఆ మహనీయునికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు పులి నవీను గౌడ్, మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణకు మొక్కలు నాటడం వాటిని సంరక్షణ చేసి పెంచడం తను చేస్తున్న ఈ సేవ కేవలం మనుషులకే కాదు అనేక రకాల పక్షులకు వాటికి గూడు నీడ పండ్లను పంచుతూ వృక్ష సంపదను పెంచుతున్న అమ్మయ్య ను అభినందించారు ఈ కార్యక్రమంలో ,గాడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ,మేరుగు కుమార స్వామి గౌడ్ ,మేరుగు మల్లయ్య గౌడు, మడుగూరి శ్రీనివాస్ గౌడ్, బొమ్మగాని వినయ్ గౌడు, వాంకుడోత్ గన్యా నాయక్ , ఈర్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నుండి రక్షించుకుందాం-ఓ ఆర్ ఎస్ వాడుకుందాం


ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర మండలం మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎహె . వీరబాబు ఆధ్వర్యంలో (ఆషాడే) ఆశ కార్యకర్తల సమావేశం జరిగినది.


ఈ సమావేశంలో వైద్యాధికారి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది ప్రతిరోజు గృహ సందర్శన చేయాలని, టార్గెట్ కపుల్స్ ను గుర్తించి, 12 వారాల లోపు గర్భిణీ స్త్రీని నమోదు చేయాలని, నిలువ నీరు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని, తద్వారా దోమల నిర్మూలన చర్యలు చేపట్టాలనిఆరోగ్య అవగాహన కల్పించారు.

ఓ ఆర్ ఎస్ ప్రాణ రక్షక ద్రవమని, ఉష్ణోగ్రతలు పెరగడం వలన, వడదెబ్బ తగిలి అవకాశం ఉంది.ఎండలో బయటకు వెళ్లి వచ్చిన వ్యక్తి, లేదా ఇంట్లో ఉన్న వ్యక్తికి కూడా వడదెబ్బ తగిలే అవకాశం ఉంది. అకస్మాత్తుగా జ్వరం రావడం. విపరీతమైన తలనొప్పి,అధిక చమట, దాహం, చమట పట్టకపోవడం, కండరాల నొప్పులు, బలహీనత ఇవన్నీ వడదెబ్బ లక్షణాలు. అప్పుడు పరిస్థితి మరి ఇబ్బందిగా ఉంటే దగ్గరలోని ప్రభుత్వ హాస్పటల్ కి వెళ్ళవలెను.

ఈ ఎండాకాలంలో మంచినీళ్లు, మజ్జిగ, నిమ్మకాయ నీళ్లు, పుచ్చకాయ తాజా పండ్లను, ఓ ఆర్ ఎస్ ఎక్కువగా తీసుకోవాలని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఆశా కార్యకర్తలు ద్వారా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి గ్రామపంచాయతీలో అందుబాటులో ఉంటాయని, గ్రామాల్లో వచ్చే జ్వరం కేసులను అశ్రద్ధ చేయొద్దని ఒకటి రెండు రోజుల్లో జ్వరం తగ్గకపోతే మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని వైద్యాధికారి తెలియపరిచారు.





ఈ సమావేశంలో హెల్త్ సూపర్వైజర్స్ శరత్ బాబు, భాస్కర్ రావు, సుభాషిని, యం ఎల్ ఎహె పి ప్రదీప్,డి ఇ ఓ కిరణ్ బాబు ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర మండలం వంగవీడు గ్రామానికి చెందిన కాంగ్రెస్స్ కార్యకర్త యన్నం వెంకటేశ్వర రెడ్డి వాణి దంపతుల చిన్న కుమార్తె యన్నం శిల్పారెడ్డి అనారోగ్య కారణంగా అకాల మృతి చెందగా వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మదిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ ఐలూరి సత్యనారాయణరెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ఓబుల కృష్ణారెడ్డి ఓబులు లక్ష్మారెడ్డి త్యాగం సుధాకర్ రెడ్డి భూక్య రాంబాబు దర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న కు ఘన నివాళి

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్





నారాయణరావు పల్లె శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో గొల్లపల్లి సొసైటీ గీతా కార్మికులందరూ సర్దార్ సర్వాయి పాపన్న 314 వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. గొల్లపల్లి గీత సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గొల్లపల్లి మాజీ ఎంపిటిసి మోలుగురి అంజయ్య గౌడ్ ,సంఘం సభ్యులు మోలుగురు శ్రీనివాస్ గౌడ్ ,మొలుగురు ఎల్లయ్య, వడ్లకొండ రాములు, మోలుగురి సత్తయ్య, మోలుగురు శ్రీనివాసు, గుర్రం రమేష్ ,గుర్రం మల్లేశం, పొన్నం అంజయ్య, ఇల్లందుల సంపత్ ,కోడూరు సంపత్, మోలుగురి సాయి దీప్ లు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనగారిక వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటను జయించిన ఘనత సర్వాయి పాపన్నకు దక్కిందని గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు అంజయ్య గౌడ్ అన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత



ప్రజా గొంతుక న్యూస్/రామగుండం


రామగుండం పోలీస్ కమిషనరేట్ అర్మ్డ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ టి. మధు పీసీ .352 అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య లత , కుమారుడు సాయి చరణ్ లకి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000 (ఎనిమిది లక్షల రూపాయల) చెక్ ను మంగళవారం రోజున రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తన కార్యాలయం లో వారికి అందజేశారు.

ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, ఏఓ అశోక్ కుమార్ ,ఆర్ఐ అడ్మిన్ దామోదర్, ఆర్ఐ హెూం గార్డ్స్ మల్లేశం, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, సూపరింటెండెంట్ సంధ్య పాల్గొన్నారు.

## వాహనాల. తనికి.లో భాగంగా.నగదు పట్టుకున్న వలిగొండ పోలీసులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 2
వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి



పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా వాహనాల తనిఖీల్లో భాగంగా వలిగొండ మండలం కమ్మ గూడెం సమీపంలోని ఆర్బిఆర్ ఫంక్షన్ హాల్ వద్ద వలిగొండ ఎస్సై డి మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఎన్నికల నిబంధనల మించి నగదు తీసుకువెళున్న గర్దాసు శివకుమార్ నుండి 5,04,569 డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహేందర్.తెలిపారు. ఎన్నికల నిబంధనలో భాగంగా ఒక వ్యక్తి 50 వేలకు మించి తీసుకువెళ్లకూడదని ఒకవేళ నిబంధనల గురించి తీసుకువెళ్తున్నట్లయితే సరైన ధ్రువపత్రాలను సమర్పించాలని తెలిపారు.

## మంథనిలో నకిలీ వాటర్ బాటిల్ల విక్రయం..

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొర్రెంకల సురేష్**

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 2

పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో నకిలీ నీళ్ల బాటిళ్ల విక్రయం యధాచ్చ గా జరుగుతున్న కూడా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు

నీళ్లు స్వచ్ఛతకు నిదర్శనం నీటిని రోజుకు ఆరు లీటర్లు అయినా తాగాలని నిపుణులు చెబుతుంటారు అయితే ఇప్పుడు ఎండ ఎక్కువ కావడం వలన చిన్న పెద్ద ఎవరికైనా సరే దాహార్తి తీర్చుకోవాలని వాటర్ బాటిళ్లు తీసుకుంటారు ఎందుకంటే వాటర్ బాటిల్లు చిన్నవి 10 రూపాయలకు, పెద్దవి 20 రూపాయలకే వస్తాయి కాబట్టి అయితే కొందరు ఇదే అదునుగా భావించి మార్కెట్లోకి నకిలీ నీళ్ల బాటిల్లను బయటకు పంపుతున్నారు వాటి తయారు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు నీటితో ఎన్నో ఉత్పత్తులను తయారు చేస్తారు అలాంటి స్వచ్ఛమైన నీటిని కూడా కల్తీ చేస్తున్నా కేటుగాళ్లు ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు

ప్రస్తుత రోజుల్లో తాగే నీటి నుండి తినే తిండి వరకు ప్రతిదీ కూడ కల్తి చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా మంథని లోని దొంతల వాడా లో పాటు పలు చోట్ల నకిలీ నీళ్ల బాటిల్ల తయారీ కేంద్రం నడుస్తుంది ఆహార భద్రత సంస్థ(ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ) నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ నకిలీ నీళ్ల బాటిల్లను తయారు చేస్తున్నారు అదేవిధంగా

( %దీ × ూ% బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్) లాంటి పూర్తి పర్మిషన్ లేకుండా ఈ నకిలీ వాటర్ బాటిల్ లను తయారు చేస్తున్నారు. ఈ నకిలీ నీళ్ల బాటాల్ల తయారు చేస్తూ వారి తయారీ బాటిళ్లపైన వారి యొక్క వాటర్ ప్లాంట్ పేరు తో కూడిన స్టిక్కరింగ్ ను ముద్రిస్తూ తక్కువ రేటుకు విక్రయిస్తూ ఎం ఆర్పి రేటు లేకుండా మంథని డివిజన్ లోని వివిధ బేకరీలకు ,వివిధ కిరాణా షాపులకు, వివిధ హెూటళ్లకు ఈ నకిలీ బాటిల్లను సప్లై చేస్తున్నారు.




ఈ నకిలీ బాటిల్ల తయారు తదంగం జరుగుతున్న కూడా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు చోద్యం చూస్తున్నారని అన్నారు. తక్షణమే నకిలీ వాటర్ బాటిల్ లను తయారు చేస్తున్న వాటర్ ప్లాంట్ పైన సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఈ నకిలీ వాటర్ బాటిల్ల తయారీ కేంద్రాన్ని మూసివేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల సంబంధిత అధికారులపై కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు

# సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్ 314 వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామంలో మేలబావి దగ్గర శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం ఆద్వర్యంలో శీ సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్ 314వ వర్ధంతిని ఘనంగానిర్వహించారు.పాపన్న చిత్రపటానికి పూల మాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అద్యక్షులు మారగోనిఅశోక్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల రాజ్యాదికారం కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడిన వీరుడుగా పేర్కొన్నారు.సంఘం కార్యదర్శి మారగోనిజంగయ్యగౌడ్ మాట్లాడుతూ మొఘల్ చక్రవర్తులను ఎదిరించి గోల్కొండ కోటపై బహుజనుల జేండాను ఎగురవేసిన దీరుడు, వంచనతో అమరుడైన వీరుడుగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకంఠమహేశ్వర గౌడ సంఘం సభ్యులు మారగోనిదేవేందర్ గౌడ్, ధయాకర్,చిన్నఅంజయ్య,పెద్ద అంజయ్య,శంకరయ్య,వెంకటేశం,సత్యనారాయణఅర్టీసి, సత్యనారాయణబ్యాంక్,నరసింహా,పాలెం భాషయ్య, సత్యనారాయణ, పల్సముఅంజయ్య,కొనుగోని శ్రీను, తెలుగుఅంజయ్య,బైరు బాలయ్య తదితరులు



## కాంగ్రెస్ లో చేరిన యువ న్యాయవాది శివకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన యువ న్యాయవాది ఆవుల శివకృష్ణ మంగళవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శివకృష్ణ కు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ ,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, ధన్నాయక్ దామోదర్ రావు, న్యాయవాదులు వోడ్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, దూడం ఆంజనేయులు, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, వడ్లకొండ రవి కిరణ్, మల్యాల కరుణాకర్ పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి




ప్రజా గొంతుక/ఉప్పల్ ప్రతినిధి:

ఉప్పల్, చిలకనగర్ డివిజన్ ఆదర్శ్ నగర్లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ సమకాలికులు, బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి, గోల్కొండ కోట తో పాటు తెలంగాణ ప్రాంతంలో సుమారు 32 కోటలను జయించి బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్నీ అందించిన భారతదేశపు తొలి గొప్ప బహుజన చక్రవర్తి, సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం చే గొప్పగా కీర్తించబడి వారి చరిత్ర, విగ్రహాన్ని లండన్ లో ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ లో భద్రపరచదమైనది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెర్దం భాస్కర్ గౌడ్, గజ్జెల సత్యరాజ్ గౌడ్, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, బుట్కూరి నవీన్ గౌడ్, అంబటి జగదీష్ ముదిరాజ్, ఎడ్ల పరమేష్, పండ్ల కిషన్ గౌడ్, పల్సర్ సోమన్న గౌడ్, మొరిగాడి ఉపేందర్ గౌడ్, షామీర్ పేట్ ధర్మారెడ్డి, బలవంత్ చారి, సాయి గౌడ్, సుధాకర్, ఎక్కల దేవి నర్సింలు, అశోక్, మల్లం నరేష్ గౌడ్, ఉపేందర్, సకినాల ప్రసాద్, హమీద్, గిర్మాజీ శ్రీనివాస్ చారి, వజ్రోజు శ్రీకాంత్ చారి, ఆలూరి రాజేష్ గౌడ్, నవీన్, వంగా రాజు గౌడ్, పాశం హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## గోరిగడ్డ తండాలో చిరుత పులి సంచారం



ఐదు మేకలు చనిపోవడంతో 75 వేలు నష్టం

లబోదిబో మంటూ గిరిజన దంపతుల కన్నీటి రోదన

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు కుటుంబానికి నష్ట పరిహారం అందించాలి

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం కుసుమ సముద్రం గోరిగడ్డ తండాలో నిన్న అర్ధరాత్రి కాట్రావత్ శామిలి బాయ్,దేవ్ సింగ్ దంపతుల యొక్క ఐదు మేకలపై చిరుత పులి దాడిచేసి చంపడం జరిగిందని రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ బతుకుదెరువు కానీ తెచ్చుకున్న మేకలు చనిపోవడంతో తీవ్ర దిగ్బ్రాంతికి గురైన కుటుంబ సభ్యులు.ఎప్పుడు ఏ టైంలో ఏం జరుగుతుందో తెలియని ఆందోళనలో గోరిగడ్డ తాండవాసులు భయబ్రాంతులకు గురవుతున్నారు.ముందే అడవి ప్రాంతం తాండాకు దగ్గరగా ఉంది. అర్ధరాత్రి వేళలో పొలాల దగ్గరకు వెళ్లి పండించిన పంటను కాపాడుకుందాం అనే రైతులు ఇప్పుడు మేకలపై జరిగిన భయంకర సంఘటన ఒక్కసారి రైతులపైన జరిగితే వారి కుటుంబాలు ఏమై పోతాయని భయపడుతున్నారు.ఐదు మేకలు చనిపోవడంతో 75 వేలు నష్టం జరిగిందని,లబోదిబో మంటూ గిరిజన దంపతులు కన్నీటి రోదన వ్యక్తం చేశారు. ఆ నిరుపేద కుటుంబానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు కుటుంబానికి నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల అమలుపై జిల్లా కలెక్టర్ సమీక్ష




ప్రజా గోంతుక న్యూస్ ప్రతినిధి

వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని ఆయా పాఠశాలల్లో మరమ్మతు పనులు చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల అమలు, కమిటీల ఏర్పాటు, పనులు చేయించే విధానంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయములోని సమావేశ మందిరంలో నీటి పారుదల, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, మున్సిపల్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ, ప్యాకేజీ-9 ఈఈలతో కలిసి కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఈవో రాజు, లింగం తదితరులున్నారు.

## పరిగి ఆర్టీసీ డిఎంపై ప్రజాసంఘాల ఆగ్రహం








డిఎం నిర్లక్ష్యం వల్ల విద్యార్థులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

ఇప్పటికైనా ఆర్టీసీ డిఎం స్పందించాలి లేనిపక్షంలో ఆందోళన చేపడతాం

ప్రజా సంఘాలు,విద్యార్థి పరిషత్ నాయకులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో టీఎస్ ఆర్టీసీ బస్టాండ్ లో డిఎం కర్ణ శ్రీ నిర్లక్ష్యం వలన చెత్తాచెదారం నిండిపోయిందని ప్రజా సంఘాలు,విద్యార్థి పరిషత్ నాయకులు అన్నారు. ముఖ్యంగా ప్రయాణికులకు త్రాగునీరు సౌకర్యం లేక అదేవిధంగా బాత్రూంలో నీటి వసతి లేక బస్టాండ్ ఆవరణలో చెత్తాచెదారంతో కురుకపోయి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు నెలకొంటున్నాయని తెలిపారు. పలుమార్లు డిఎం దృష్టికి తీసుకెళ్లి విన్నవించిన నియంత లేక నిమ్మకు నీరెక్కినట్టు వివరిస్తున్నదని హెద్దెవా చేశారు.ఈ విషయంపై ప్రజా సంఘాలు, విద్యార్థి పరిషత్ నాయకులు మాట్లాడుతూ పరిగి ఆర్టీసీ డిఎం కుల్కచర్ల బస్టాండ్ పైన వివక్షత చూపుతుందని ఇక్కడ పేద మద్దతు కుటుంబాల ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు పడుతుంటే ఆమె కావాలని వివక్ష చూపిస్తుందని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి లేని పక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

ప్రజా గొంతుక న్యూస్

మంచిర్యాల జిల్లా :



మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణం రామాలయంలో నివసించే సిగ్గేమ్ మోహన్ కుమార్ అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు స్థానిక ఎస్సై జి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదులో ని ఒక పాలిటెక్నిక్ కాలేజీలో రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సెగ్గం మోహన్ కుమార్ అనే యువకుడు చదువుతున్నాడు ఇటీవల తండ్రి బాగా చదువుకోవాలని చాలాసార్లు

మందలించేడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని స్థానిక ఎస్సై జి రాజశేఖర్ తెలుపడం జరిగింది

## ఎమ్మెల్యే విజయ రమణారావును కలిసిన న్యాయవాదులు



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

ఇటీవల సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక కావడంతో అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీరాములు సుల్తానాబాద్ కోర్టు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వోడ్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, దూడం ఆంజనేయులు, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, వడ్లకొండ రవి కిరణ్, మల్యాల కరుణాకర్ పాల్గొన్నారు.

# సమాజంలో మీడియా పాత్ర అనిర్వచనీయం

## నవోదయలో సీట్ సాధించిన గిరిజన విద్యార్థి కేతన్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్లు ప్రతినిధి. మంద అశోక్




జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఇటీవల ప్రకటించిన ఆరో తరగతి పరీక్ష ఫలితాలలో బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామ తూర్పు తండాకు చెందిన భూక్య గోవిందు ,మంగమ్మ దంపతుల కుమారుడు భూక్య కేతన్ రావినూతల గ్రామంలోని శ్రీ వాణి విద్యాలయంలో ఐదో తరగతి చదువుతున్నాడు. ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు కూసుమంచిలోని చరణ్ కోచింగ్ సెంటర్ నందు నవోదయ కోచింగ్ తీసుకున్నాడు. ఇటీవల నవోదయ ఎంట్రన్స్ పరీక్షలు రాయగా ప్రకటించిన ఫలితాలలో సత్తా చాటి పాలేరు నవోదయ కళాశాలలో సీటు సంపాదించి గిరిజన బిడ్డలకు ఆదర్శంగా నిలిచాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరపనేని మల్లికార్జునరావు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు మాట్లాడుతూ భూక్య కేతన్ ను ఆదర్శంగా తీసుకొని పాఠశాలలోని పిల్లలందరూ ఈ విధంగా సత్తా చాటి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. నవోదయలో సీటు సాధించిన గిరిజన బిడ్డ భూక్య కేతన్ కు తండా గిరిజన పెద్దలు, నాయకులు అభినందనలు తెలిపారు. గిరిజన పెద్దలు మాట్లాడుతూ కేతన్ ను ఆదర్శంగా తీసుకొని పిల్లలందరూ చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు, గిరిజన వాసులకు, పాఠశాల సిబ్బందికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణంలో గౌడసంఘం ఆధ్వర్యంలో శ్రీసర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ 314 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అద్యక్షులు చింతకిందిఅంజయ్యగౌడ్, ప్రదానకార్యదర్శితోరుపునూరి వెంకటేశ్ గౌడ్,మాజీ ఆద్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్,వైస్ ఛైర్మన్ బత్తులశ్రీశైలంగౌడ్ ఉపాద్యక్షులు చెన్నగోనీవేంకటేశ్ గౌడ్,ఉడుగు శ్రీనివాస్ గౌడ్,బొంగుజంగయ్యగౌడ్,మునుకుంట్ల సత్యనారాయణగౌడ్ ఉసికాగులరమేశ్ గౌడ్,ఉడుగు మల్లేశ్ గౌడ్,తోరుపునూరి బాబుగౌడ్,చెరుకు లింగస్వామి గౌడ్,బోడిగె బాలక్రిష్ణగౌడ్, సందగళ్ల సతీష్ గౌడ్, తోరుపునూరి శ్రీనివాస్ గౌడ్,చేరుకు సత్యనారాయణ గౌడ్,వరకాలరవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన జాతి ఐక్యత కేంద్ర బిందువు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్..



ప్రజాకు గొంతుక న్యూస్ గుర్రంపోడ్,

సామాన్య కుటుంబంలో పుట్టి కల్లుగీత వృత్తి చేసుకుంటూ బహుజనులకు అహర్నిశలు అండగా నిలుస్తూ, వారిని దోచుకొంటున్న వారిని ప్రతిఘటించి, ధైర్య సాహసాలతో వీరోచితంగా పోరాడిన బహుజనుల నాయకుడు సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ అని గౌడ సంఘం మండల నాయకులు అన్నారు. మంగళవారము మండల కేంద్రంలో గౌడ సంఘం ఆద్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాగరిక సమాజం, ప్రజాస్వామ్య రాజ్యంగా తీర్చిదిద్దడానికి ప్రజలను యోధులుగా తయారుచేసి ధైర్యసాహసాలతో వీరోచితంగా పోరాడిన ధీరుడు తొలి తెలుగు బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గాలి రమేష్ బాబు(కొండల్) గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ఐతగొని వెంకటేశం గౌడ్,రావుల సైదులు(ఆర్ఎస్) గౌడ్, గుర్రంపోడ్ గ్రామ శాఖ అధ్యక్షకార్యదర్శులు రావుల సైదులు ఉపాధ్యక్షుడు వడ్డెగోని రాంబాబు గౌడ్,రావు లవెంకటేశ్వర్లు గౌడ్, అంజయ్య గౌడ్, కళ్యాణ్ గౌడ్, రావుల నర్సింహ్మ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్, వడ్డెగోని శ్రీశైలం గౌడ్, ముద్దం శంకర్ గౌడ్,వడ్డెగోని సైదులు గౌడ్, భీమనపల్లి లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సూరి ని ఆత్మీయంగా సత్కరించినఆదివాసి రాష్ట్ర ప్రతినిధి బృందం



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

విద్య పరంగా ఆర్థికంగా ఇబ్బంది పడే ఆదివాసి విద్యార్థులను దత్తత తీసుకొని విద్యార్థులకు చేయుతనిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ సూరి ని ఆత్మీయంగా సత్కరించిన ఆదివాసి రాష్ట్ర ప్రతినిధి బృందం. ఎస్సై గారు నిరుపేద ఆదివాసి విద్యార్థులను దత్తత తీసుకొని వారికి కుటుంబ పరంగా అండగా ఉంటూ వారు చదువుకునేందుకు పుస్తకాలు, ఖర్చులు, ఉచితంగా దుస్తులు అనేక మంది విద్యార్థులకు సేవ చేస్తున్నారు. వారు దత్తత తీసుకున్న ఏడుల్లబయ్యారం కుంజ లలిత ఆరో తరగతి విద్యార్థిని తో ఆత్మీయంగా శాలువా,పూల మొక్కతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి మరియు తుడుందెబ్బ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ తాటి లక్ష్మణ్, జిల్లా నాయకులు వరస విజయ్, సోయం చిక్కన్న, రవి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలపై నిరంతరం పోరాట శ్రామికులు జర్నలిస్టులు :బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి.

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

ప్రజా సమస్యల పోరాటంలో అలుపెరుగని శ్రామికులు జర్నలిస్టులని, సమాజ సేవలో మీడియా పాత్ర అనిర్వచనియమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో జర్నలిస్టులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన కమిటీ సభ్యులను ఆమె ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ,ప్రజా సమస్యలపై నిరంతరం తమ కలంతో గన్ను లాగా ఎక్కుపెట్టి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏకైక కలం వీరులు జర్నలిస్టులని,వారి సేవలు అభినందనీయం అన్నారు. కరోనా కష్టకాలంలోనూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి,ప్రజా శ్రేయస్సు కోసం అధికారులను, ప్రభుత్వాన్ని అప్రమత్త చేస్తూ పోరాడిన యోధులు జర్నలిస్టులను ఆమె అన్నారు. పార్టీలకతీతంగా పాత్రికేయ పరస్పర సహకారంతో నడిచినప్పుడే సమాజ శ్రేయస్సు కలుగుతుందని ఆమె అన్నారు. మండల పాత్రికేయుల సహకారం తమపై ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఎంపీ అరవిందు దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసవి రవి ప్రధాన కార్యదర్శి కడకుంట్ల



జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్,సాంస్కృతిక కార్యదర్శి పెద్దండి ముత్యపు రాజు రెడ్డి,నిజనిర్ధారణ కమిటీ సభ్యులు సింగిడి శంకరయ్య, రసూల్,శ్యాంసుందర్,పాత్రికేయులు లింబాద్రిగౌడ్,ప్రవీణ్, జితేందర్, మహేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి,సీనియర్ నాయకులు కురుమ మల్లారెడ్డి,కుంబోజి రవి,సామల్ల సతీష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూలు ఎంపి అభ్యర్థి డా.మల్లురవిని గెలిపించండి

- మాలల మద్దతు కాంగ్రెస్ పార్టీకే
- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-


దళితుల అభ్యున్నతి సాధికారత కోసం గతంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేసిందని ప్రస్తుతం రాష్ట్రంతో పాటు దేశంలో అధికారంలో ఉంటే దళిత, బలహీన వర్గాలకు మరింత మేలు జరిగే అవకాశం ఉన్నదని అందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నానని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య పేర్కొన్నారు.మంగళవారం అచ్చంపేటలోని ఆదర్శనగర్ కాలనీలో మాల మహానాడు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాల ప్రజా, సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ బూర్గుల వెంకటేశ్వర్లు,గోపోజు రమేష్,మన్నే శ్రీధర్ రావు లతో కలిసి చెన్నయ్య మాట్లాడుతూ గతంలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తెచ్చి చట్టబద్దత చేయటం,ఆహార భద్రతా చట్టం, భూపంపిణీ చట్టం,బ్యాంకుల జాతీయికరణ,పబ్లిక్ రంగ సంస్థల ఏర్పాటు లాంటి చట్టాల ద్వారా దళిత,గిరిజన బలహీన వర్గాల బహుముఖ అభివృద్ధికి పాటు పడింది కాంగ్రెస్ పార్టీ అని జి.చెన్నయ్య తెలిపారు.ప్రస్తుతం అధికారం లో ఉన్న బిజెపి కేవలం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తు పబ్లిక్ రంగాన్ని మెత్తం ప్రైవేటు చేస్తూ దేశ సంపదను వారికి దొచిపెడుతుందని దేశంలో బిజెపి నీ గద్దె దించితేనే దళిత,గిరిజనుల బలహీన వర్గాలకు రక్షణతో పాటు రిజర్వేషన్లు



ఉంటాయని

దీనిని గమనించి దళిత బహుజనులంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డా.మల్లు రవిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని జి. చెన్నయ్య కోరారు. ఈ సమావేశంలో మాల మహానాడు నేతలు కుంద మల్లిఖార్జున్ కల్ముల బాలస్వామి, హరిశ్చంద్ర, ఎనుపోతుల అనిల్, పెర్ముల రాజేష్, వేద వ్యస్ వెంకటేష్, జీ.అంజి,వెంకటేష్,అభి, మల్లేష్, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె గిరి గౌడ్ ఎన్నిక



ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా

తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కలకొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మంగళవారం రోజు టి ఎస్ ఎస్ ఓ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పల్లె గిరి గౌడును ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ జిల్లా నాయకులు కొప్పు శేఖర్ మరియు ప్రవీణ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు అనేకమైన విద్యార్థి సమస్యల పాలుపంచుకునే విధంగా నా యొక్క కర్తవ్యాన్ని నిర్వహిస్తానని అలాగే విద్యారంగంలో ఉన్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలియజేస్తు ఈ రోజు నాకు టి ఎస్ ఎస్ ఓ ఆర్గనైజేషన్ లో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు గిరి తెలియజేశారు.

## ప్రజా పోరాటాల నాయకుడు ఎండి జహంగీర్ ను గెలిపించండి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




పేదల మనిషి నిరంతర ప్రజ పోరాట ఉద్యమాల నాయకుడు ఎండి జహంగీర్ ను భువనగిరి పార్లమెంట్ నీయోజకవర్గ సీపీఎం అభ్యర్థిగా ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని సీపీఎం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం ష్టానిక గట్టుశ్రీరాములు ఫంక్షన్ హాల్ లో మునుగొడు నీయోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో వారు ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ చిన్నతనం నుండె పేదల కష్టాలను చూసి నిరంతర ప్రజా పోరాటాలను నిర్వహిస్తూ ప్రజా సమస్యలే తన దిన చర్యగా భావించి ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న ఎండి జహంగీర్ సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్జిగా ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.అభ్యర్జి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తన దినచర్యగా భావించి నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ పోరాటాలు నిర్వహిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు జగదీశ్, నల్లగొండ జిల్లా సీపీఎం కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, యదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండశ్రీశైలం,పాలడుగు నాగార్జున, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహా, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేశ్, మందల కార్యదర్శులు గంగాదేవి సైదులు,బండారునరసింహా,ఎర్పుల యదయ్య, మిరియాల భరత్, మొగుదాల వెంకన్న, జిల్లా కమిటి సభ్యులు బూరుగు క్రిష్ణారెడ్డి,ఎండి పాష, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యేను కలసిన మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు



రామగిరి లావణ్య నాగరాజు

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ని కలిసిన మహిళ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలుగా రామగిరి లావణ్య మహిళ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఇటీవల నూతనంగా నియమకమైన రామగిరి మండలం ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ని మర్యాద పూర్వకంగా రామగుండం ఎమ్మెల్యే ఆఫీస్ లో కలిశారు మరియు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ని శాలువాతో సన్మానించడం జరిగింది మరియు ఎమ్మెల్లే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ లావణ్య ను అభినందించడం జరిగింది.

## మాజీ వైస్ చైర్మన్ ను పరామర్శించిన గౌడ సంఘం నాయకులు




ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి :

మాజీ వైస్ చైర్మన్ విర్లపల్లి రాయమల్లు గౌడ్ తల్లి చనిపోయిన సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర నాయకులు వల్ల ఇంటికి వెళ్లి పరామర్శించారు,ఈ కార్యక్రమంలో మెరుగు.హనుమంత్ గౌడ్,జిల్లా నాయకులు కోట రవి గౌడ్,బెందె.నాగభూషణం గౌడ్, గున్నాల.శ్రీధర్ గౌడ్,బుసరపు సంతోష్ గౌడ్,నేరెళ్ల బాబు గౌడ్ పర్మర్శించారు.

## శ్రామిక రాజ్య స్థాపనే సర్వాయి పాపన్న కు నివాళి

## కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు గుండెబోయిన రవిగౌడ్.

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మార్చి 2: మొగల్ సామ్రాజ్య వాదులను గడ గడలాడించిన సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర ను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, అయన స్పూర్తితో మరింత పోరాటాల ను ముందుకు తీసుకొని పోతామని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ లో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో 314 వర్ధంతి సభను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన రవిగౌడ్ మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలనీ అన్నారు.పాపన్న ఏలిన 21 కోటలను ప్రభుత్వం పర్యాటక కేంద్రాలుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలనీ అన్నారు. సమస్య ల పరిష్కారం కొరకు సర్వాయి పాపన్న స్పూర్తితో కల్లు గీత కార్మికులు పోరాటలకు సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్య క్రమం లో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మటి సదయ్య గౌడ్, పైడిమల్ల భరత్ గౌడ్. కుదురు వీరస్వామి గౌడ్, ఎస్ ఎఫ్ ఐ, జిల్లా కార్యదర్శి తోకల రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జాగాటి రవితేజ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

ప్రజా గొంతుక ఏప్రిల్ 2 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి గడ్డం వెంకటేష్

అశ్వారావుపేట నియోజక వర్గ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వర రావు అధ్యక్షతన ములకలపల్లి మండలంలోని నర్సాపురం గ్రామంలో కొట్ట మైసమ్మ తల్లి ఆలయం ప్రాంగణంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశనికి ముఖ్య అతిథిగా ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు రాజ్యసభ సభ్యులు వద్దిరజు రవి చంద్ర ఎమ్మెల్సీ తాత మధు సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు నియోజక వర్గ నాయకులు జడ్పిటిసి సున్నం నాగమణి డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొని

ఖమ్మం మాజీపార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు గారి గెలుపు కొరకై నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ విస్తృత సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు మాజీఎంపీ నామా నాగేశ్వరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ములకలపల్లి మండలంలో తను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు.కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి కార్యకర్తలు నాయకులు ప్రజల్లోకి వివరించాలని,అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు నియోజక వర్గ నాయకులు వగ్గేల పూజ నారం రాజశేఖర్ సత్యవరపు సపూర్ణ మోటూరి మోహన్ కృష్ణ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు ఎంపీటీసీ మొహర మనీ సెనగపాటి సీతారాములు బీక్కుమాల్ల సుధాకర్



నందమూరి సురేష్ మరియుమండల నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయం ఈ కళాశాల

ప్రజా గొంతుక న్యూస్/ ప్రతినిధి ఇరుగు పుల్లారావు

సమస్యలకు నిలయంగా ఖమ్మం బీసీ వెల్ఫేర్ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల. నేలకొండపల్లి మండల పర్యటనలో ఉన్న టీ జి పి ఏ జిల్లా కమిటీ కి ఖమ్మం జిల్లా కేంద్రంలో రఘునాధపాలెం శారద పాల్ టెక్నిక్ కాలేజీలో నిర్వహిస్తున్న బీసీ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల లోసమస్యలు వున్నాయని తెలవడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని వాస్తవాలను పరిశీలించగా ప్రస్తుతం అక్కడ 270 మంది విద్యార్థినులు డిగ్రీ చదువుతున్నాను అక్కడ బి ఏ ఎహె ఇ పి 40,బి కామ్ బి ఏ 40,బీకామ్ సి ఏ 40, బి ఎస్ సి ఎంపీసీ 40,బి ఎస్ సి ఎంపీసీస్ 40,బి ఎస్ సి బి జడ్ సి 40,బి ఎస్ సి యం బి జడ్ సి 40, బి ఎస్ సి యం ఎస్ బి ఎస్ 40 కలిపి 320 సీట్లు ఉన్నాయి ఈ 2023-2024 విద్యా సంవత్సరం నకు గాను ఆర్ డి సి సెట్ నోటిఫికేషన్ ఇచ్చింది లాస్ట్ డేట్ 12-14-2024, హాల్టికెట్స్ ఏప్రిల్ 21 నుండి అందు బాటులోకి వస్తాయి పరీక్ష ఏప్రిల్ ఏప్రిల్ 28 న నిర్వహిస్తారు . ప్రస్తుతం 270 మంది విద్యార్థినులు ఇక్కడ చదువు తున్నారు ఇక్కడ విద్యార్థినులకు సరిపడా బాత్రూమ్ లు లేవు నీళ్ల సమస్య తీవ్రంగా ఉంది ఇక్కడ ట్యాంకర్లు ద్వారా అరకొరగా నీటిని తీసుకు వస్తున్నారు ఇక్కడ మొత్తం 15 మంది సిబ్బంది వుండగా వారిలో ఇద్దరు మాత్రమే రెగ్యులర్ సిబ్బంది మిగిలిన 13 మంది గెస్ట్ అధ్యా పకులు గా వున్నారు ఇక్కడ సరిపడా ల్యాబ్స్ కంప్యూటర్లు లేవు ఈ కళాశాలకు సుమారు 20 నుండి 22 క్లాస్ రూమ్ లు అవసం కాగా ప్రస్తుతం 12 రూమ్ లు మాత్రమే అందుబాటులో వున్నాయి ప్రస్తుతం ఇక్కడ చదువు తున్న 270 మంది కే సరిపడా వసతులు లేని పరిసస్తితులలో వచ్చే విద్యా సంవత్సరం సుమారు 600 ల మంది ఇక్కడ వుంటారు.మరో ప్రధాన సమస్య ఇక్కడ కూరగాయలు గుడ్లు పండ్లు చికెన్ మటన్ సరిగా మెనూ ప్రకారం సరిపడా ఇవ్వడంలేదు అందుకు కారణం ప్రస్తుతం వున్న కాంట్రాక్టర్లు సుమారుగా 3 నెలలనుండి మటన్ చికెన్ విద్యార్థినులకు పెట్టడం లేదు మధ్యలో ఒకసారి మాత్రం ప్రిన్సిపల్ చొరవతో చికెన్ విద్యార్థినులకు పెట్టడం జరిగింది కాంట్రాక్టర్లు కు నోటీసులు జారి చేసినా వారిలో మార్పు లేదు వారి నిర్లక్ష్య వైఖరితో విద్యార్దినులకు పౌష్టికాహారం అందుబాటులో లేకుండా పోయింది కూరగాయలు పండ్లు గుడ్లు సైతం సరిగా సప్లై చేయడంలేదు కనుక ప్రభుత్వం అధికారులు సత్వరం స్పందించి ఇక్కడ వున్న ప్రస్తుత సమస్యలను పరిష్కరించాలని గురుకులాల వ్యవస్థలో కాంట్రాక్టుల వ్యవస్థలో గవర్నమెంటు నిర్ణయించిన ధరలకు టెండర్లు వేయకుండా టెండరు దక్కించు కోవాలనే స్వార్థంతో తక్కువ దరలకు కోడ్ చేస్తూ టెండర్ దక్కించుకొన్ని ధరలు పెరిగాయని గిట్టడం లేదని నాసిరకం సరుకులు పండ్లు కూరగాయలు గుడ్లు చికెన్ మటన్ వంటివి అరకొరగా సప్లై చేస్తూ పిల్లలకు పౌష్టికాహారం అందకుండా అదికారులతో లాలూచిపడి కాలం వెళ్లదీస్తూ









సమస్యను బైటకి రాకుండా చేస్తున్నారు.ఈ సమస్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గురుకులాల్లో ప్రస్తుతం వున్న టెండర్ విదానాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం టెండర్లు వేసి డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు జనరల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి కోట లోకేష్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయ కుమారి జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి పొట్టపింజర చిట్టి బాబు ఉపాధ్యక్షులు సుదర్శన్ ముత్యలరాజు జాయింట్ సెక్రటరీ చప్పిడి అనూష వెంకట్రావు సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి అనిల్ కుమార్ మరియు జిల్లా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## నిరంతరాయ విద్యుత్

# సరఫరాకొనసాగింపుకొరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం...

### విద్యుత్ శాఖ ఏడి

### ఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాష.

ప్రజా గొంతుక న్యూస్/ జిల్లాస్టాఫ్,రిపోర్టర్,గద్వాల జిల్లా.

అలంపూర్,సబ్,డివిజన్,విద్యుత్,శాఖవారిపరిధిలోనాణ్య మైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగింపు కొరకు ఏప్రిల్ 03.2024 నమధ్యాహ్నం3:00గంటల నుంచి సాయంత్రం 5:00గంటలవరకుఉండవెల్లి మండలం 33/11 కె.వి అలంపూర్ చౌరస్తా సబ్ -స్టేషన్ నుండి వెళ్లే 11 కె.వి పుల్లూరు ఫీడరు పరిధిలోమరియువడ్డేపల్లి మండలం 33/11 కె.వి రామాపురం సబ్ -స్టేషన్ నుండివెళ్లే11కె.విరామాపురం11కె.విబుడ్డారెడ్డిపల్లి ఫీడర్ల పరిధిలోఒరిగిన విద్యుత్,స్థంబాలనుసరిచేయు పనులు మరియు మిడిల్,పోల్స్,ఎత్తేపనులు అలాగే లైన్లను తాకే చెట్లకొమ్మలనుతొలగించే పనులుచేయటంజరుగు తున్నందువలనవిద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్నమక్బుల్,భాషతెలియజేశారు.అలాగేవడ్డేపల్లిమున్సిపాలిటీ పరిధిలోనిశాంతినగర్,టౌన్,ఏరియాలోవిద్యుత్ నియంత్రికల దగ్గర (ఎర్తింగ్) పునరుద్ధరణ పనులుచేయటంజరుగుతుందనీఆయనతెలియజేశారు.కావున ఆయా 11 కె.వి ఫీడర్ల పరిధిలో ఉండే పుల్లూరు,కలుగొట్ల,మిన్నిపాడు, రామాపురం, తిమ్మాజిపల్లి,బుడ్డారెడ్డిపల్లి మరియుశాంతినగర్ గ్రామాలకు మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00గంటలవరకువిద్యుత్, సరఫరాలోఅంతరాయంఉంటుందనికావునవిద్యుత్,వినియోగదారులు అందరూ విద్యుత్ అధికారులకు సహకరించగలరనీ విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాషపత్రికపరంగాతెలియజేశారు.



## పల్లా రాజేశ్వర్ రెడ్డిని విమర్శించే స్థాయి కడియం ది కాదు

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



పల్లా రాజేశ్వర్ రెడ్డిని విమర్శించే స్థాయి కడియం శ్రీహరి ది కాదు అని

బచ్చన్నపేట బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల్ కన్వీనర్ పడిగెల కరుణాకర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎమ్మెల్యే పల్లా ను విమర్శించే స్థాయి కడియం కు లేదు,కడియం ఎమ్మెల్యే గా గెలించినాడుఅంటే అది పల్లా పెట్టిన బిక్ష.గుర్తుపెట్టుకో కబర్ధర్ కడియం శ్రీహరి అని హెచ్చరించారు. రానున్న రోజుల్లో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలు, వరంగల్ పార్లమెంట్ ఓటర్లు ఓటు ద్వారా మీకు బుద్ధి చెప్తారని అన్నారు.

## బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా..!



### బిజెపి మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం

భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండల నూతన కమిటీని మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నియమించడం జరిగినది.

ప్రధాన కార్యదర్శులుగా మిన్నలపురం జలంధర్ (కొడవటూరు) , కందుకూరి నవీన్ (కొన్నె), బీజేవైఎం మండల అధ్యక్షునిగా బంగారు మహేష్ (నాగిరెడ్డిపల్లి), ఓబీసీ మోర్చా మండల అధ్యక్షునిగా గంగిశెట్టి శ్రీనివాస్ (కట్కూరు), కిసాన్ మోర్చా మండల అధ్యక్షునిగా నీల కనకయ్య (కొడవటూరు), ఎస్సీ మోర్చా మండల అధ్యక్షునిగా జంధ్యాల సురేష్ (పోచన్నపేట), కమిటీలను ఎన్నుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బేజాడి సిద్ధులు, జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం కోటి రాజు , మండల నాయకులు సీత రాములు,జూకంటి గణేష్ , బిజెపి సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దరాజు, మరియు నాయకులు కక్కెర్ల రాజు,నారాయణ,రాములు, రాం బాబు,మధుసూదన్ రెడ్డి, భాస్కర్,చంద్రమౌళి, రమేష్, సాయి, కిషన్ ,కరుణాకర్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మనోహరాబాద్ 2ఏప్రిల్(ప్రజా గొంతుక)



ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కందల శ్రీనివాస్ కూలిపని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు.గత 5 సంవతరాల క్రితం అతను రోడ్డు ప్రమాదానికి గురి కాగా అప్పటి నుండి ఇంటి వద్దనే ఉంటున్నాడు.ఈ నెల 1న సాయంత్రం పొలంకు వెళ్ళాడు.కొంత సమయం తరువాత ఇంటికి ఫోన్ చేసి ఉదయం వస్తానని చెప్పాడు.ఉదయం కులస్తుడు కందల శ్రీనివాస్ చెట్టుకు ఉరి వేసుకున్నాడని,అతని భార్యకు తెలుపగా,అక్కడకు వెళ్లి వారు చూడగా అతను తాడుతో ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు.భర్త అనారోగ్య కారణంగా జీవితంపై విరక్తి చెంది చనిపోయాడని భార్య కందల పద్మ ఇచ్చిన పిర్యాదు మేరకు అతన్నితూప్రాన్ ప్రభుత్వ మార్చురికి తరలించి,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## వెటర్నరిలైవ్,స్టాక్,ఆఫీసర్ ,వెంకటేశ్వర్లులఘనంగాపదవివిరమణవీడ్కోలు.



ప్రజా గొంతుక న్యూస్/ జిల్లాస్టాఫ్,రిపోర్టర్,గద్వాల్ జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా పశువైద్యశాఖజిల్లా కా ర్యాలయంలోమంగళవారంమల్దకల్,మండలంలోనిబిజ్వారంగ్రామంలోపశు వైద్యశాలలోపనిచేస్తున్న వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు పదవి విరమణవీడ్కోలుసమావేశాన్నిఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పశువైద్యశాల ఎడి డాక్టర్ యు.ఆర్.రమేష్ సభాధ్యక్షత వహించగా కార్యక్రమానికిటిఎన్జీఓనాయకులుభీమన్న,బీజాపూర్,ఆనంద్,నాగార్జునగౌడ్,హాజరయ్యారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజమేనని వారు అన్నారు.వెంకటేశ్వరులు నలభై(40)సంవత్సరాల పాటు విధులపరంగా పనిచేసిపలువురిమన్నన్లుపొందారు.వివిధ గ్రామాలలోపశువైద్యసేవాలు అందించి రైతుల మనసులో సుస్థిరమైన స్థానాన్నిసంపాదించుకున్నారనివారుకొనియాడారు.

పదవివిరమణఅనంతరం వారి జీవిత కాలంలో వారిఆయురారోగ్యంపట్ల శేష జీవితంగడిపేందుకు భగవంతుడుఆశీర్వదించాలని కోరుకున్నారు. అనంతరము పశువైద్య శాఖఅధికారులు,సిబ్బంది ,బంధుమిత్రులు కే. వెంకటేశ్వర్లుఅతనిసతీమణసత్యవతినీఘనంగాశాలువ,పూలమాలలతోఘనంగాసత్కరించారు.

ఈకార్యక్రమంలోవెటర్నరీఏడీలువెంకటనారాయణ,జ్ఞానశేఖర్,శ్రీనివాసులు,సూపర్డెంట్, యాకోబు,సీనియర్ పాత్రికేయులు పెద్దఇస్మాయిల్,తెలంగాణనాలుగవతరగతిఉద్యోగ సంఘ నాయకులు బంగి కృష్ణుడు,డాక్టర్లు శంకరయ్య,శిరీష,వినయ్ కుమార్, యామిని సాయి, స్వరూప రాణి, పుష్పలత, జెవివో లు,ఎల్ఎస్ఎ లు,రిటైర్డ్ ఎంఇఓస్వామి,పశు వైద్యశాలసిబ్బంది,కుటుంబసభ్యులు,బంధుమిత్రులు ,తదితరులుపాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి :: ములుగు జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) పి.శ్రీజ




**ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చూడాలి**

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 2:ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ,ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా అదనపు కలెక్టర్ ,జిల్లా వైద్య అధికారుల తో కలిసి నెల వారి సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవల సంఖ్య పెరిగే విధంగా చూడాలని అన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రికి వచ్చే వారికి వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని , మండలలలో ఉండే ప్రాథమిక వైద్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ఆశ వర్కర్ల పాత్ర కీలకంగా ఉంటుందని ప్రజలకు ఆరోగ్య సూత్రాల విషయంలో ప్రజలను అవగాహన పెంచే విధంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించా లని ,ఆశ వర్కర్స్ కి ప్రత్యేకంగా శిక్షణ అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవా లని సూచించారు.

ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యం కోసం వచ్చేవారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు. గర్భిణీ స్త్రీల వివరా లు ఏ ఎన్ సి రిజిస్టర్ లో నమోదు చేయా లని , ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రెగ్నెన్సీ క్యాలెండర్ ఏర్పాటు చేసుకోవాలని , వైద్యుల మరియు సిబ్బంది హాజరు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఎమర్జెన్సీ సమయం లో 108 వాహనాలు నిరంతరం అప్ర మత్తంగా ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అలేం అప్పయ్య , ములుగు సామాజిక ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ జగదీష్ , సి హెచ్ సి ఏటూర్ నాగారం వైద్యాధికారి డాక్టర్ సురేష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఏటూరు నాగారం డాక్టర్ క్రాంతి కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్, డాక్టర్ రవీందర్ నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.




**తాడ్వాయి మండలం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్.**

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 2: ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందు లూ తలెత్తకుండా చూడాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలంలో ఏర్పాటు చేసిన రైతు వేదికలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు పై శిక్షణ తరగతుల కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తమ పంటకు మద్దతు ధర సాధించ దానికి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు, మట్టి పెడ్డలు , రాళ్లు లేకుండా శుభ్రపరచాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పంట తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.

ధాన్యం విక్రయించే సమయం లో రైతులు తమ ఫోన్ నెంబర్ ను ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాకు లింక్ చేసి తీసుకుని రావాలని, ధాన్యం విక్రయించే సమయంలో ఓటిపి కోసం సెల్ ఫోన్ తీసుకుని రావాలని , ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం బ్యాంక్ ఖాతా పుస్తకం తమ వెంట తీసుకుని రావాలని అన్నారు.

కొనుగోలు కేంద్రంలో అవసరమై న మౌళిక వసతులను సరి చూసుకొని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఏ వో విజయ్ చంద్ర , డి సి ఓ సర్దార్ సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, స్థానిక ఎమ్మార్వో రవీందర్ , ఎల్ డి యం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ట్రైనీ కలెక్టర్లు





ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల, ఏకలవ్య పాఠశాలలను ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్ మరమట్ మంగళవారం సందర్శించారు. ముందుగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలైన గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన నాణ్యమైన విద్యతోపాటుగా వారికి పోష్టికరమైన ఆహారము అందించడమే కాక వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా సంతోషకరమని, ఉపాధ్యాయులు గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి సబ్జెక్టులలో వారికి అర్థమయ్యే రీతిలో విద్యను బోధించి వారి భవిష్యత్తును బంగారు బాటలో పయనించేలా చూడాలని, తల్లిదండ్రుల తర్వాత గురువులే తల్లిదండ్రులని ఈ యొక్క అంశాన్ని దృష్టిలో పెట్టుకొని మీ పిల్లలను చూసుకున్నట్లే ఈ గిరిజన పిల్లల యొక్క బాగోగులు చూడాలని అన్నారు. పిల్లలకు చదువుతోపాటు వారికి ఇష్టమైన క్రీడలలో కూడా మంచి మెల కువలు నేర్పించి అంతర్జాతీయ క్రీడలలో పాల్గొనేలా చేస్తున్నందుకు సంబంధిత ఉపాధ్యాయులకు అభినందిస్తున్నామని అన్నారు.గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు 10వ తరగతి వరకు చదివిన తర్వాత మార్కులను బట్టి వారు పై చదువులు చదవడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా సహకారం అందించి వారు పై చదువులు చదివే విధంగా శ్రద్ధ తీసుకోవడం శు భపరిణామని, అందుకు విద్యార్థిని విద్యార్థులు తప్పకుండా ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధగా విని బాగా చదివి 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని మీరు చదివిన పాఠశాలకు మంచి పేరు తేవడమే కాక మీకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు గురుదక్షిణగా మీరు తెచ్చుకున్న మార్కులు వారికి అందించినట్లుగా ఉంటుందని, మీయొక్క తల్లిదండ్రులు కూడా మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి వృద్ధిలోకి రావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సిఓ, గురుకులం వెంకటేశ్వర్లరాజు, ఏటిడిఓ నరసింహారావు, హెచ్ఎం నాగమణి ,ఈఎంఆర్ స్ ప్రిన్సిపాల్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులుగా సూత్రాల స్వామి



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండల కేంద్రంలో శ్రీ పార్వతి శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఓదెల గ్రామ శ్రీ మల్లికార్జున నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులుగా సూత్రాల స్వామిని ఉపాధ్యక్షులుగా చెరుకు సదయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా అదే విధంగా మిగతా కమిటీ సభ్యులను పాతవారినే కొనసాగించాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు నిర్ణయించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సూత్రాల స్వామి మాట్లాడుతూ సంగం అభివృద్ధి కొరకు సంఘం సభ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని వారికి న్యాయం జరిగేలా చూస్తానని అదేవిధంగా సంఘం అభివృద్ధికి తోడ్పడతానని వారన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సూత్రాల శ్రీనివాస్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు చెరుకు రాజు సంగం సభ్యులు చెరుకు శంకరయ్య సూత్రాల శంకరయ్య చెరుకు సదానందం సూత్రాల రవి సూత్రాల మల్లయ్య నాయి బ్రాహ్మణ సేవా సంఘం మాజీ అధ్యక్షులు చెరుకు మహేష్, సూత్రాల పోషాలు,సూత్రాల వెంకటేశ్వర్లు చెరుకు శ్రీనివాస్ సూత్రాల శ్రావణ్ సూత్రాల నాగులు తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్ ప్రారంభించిన...

## - పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి)

ప్రజా గొంతుక పెద్దపల్లి :



సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన బాధితుల వెలుసుబాటు కోసం బాధితులు నేరుగా ఫిర్యాదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ రామగుండం కమిషనరేట్‌లోనే ప్రత్యేక సైబర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం రామగుండం కమీషనరేట్ లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు, బాధితులకు సత్వర సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించడం జరిగింది అనిసైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో పర్యవేక్షక అధికారిగా ఏసీపీ వెంకటరమణ , ఇన్‌స్పెక్టర్ కృష్ణ మూర్తి, 01 హెడ్ సీలు, 07 మంది కానిస్టేబుళ్లు ఉంటారు. ఈ బృందం సైబర్ బాధితులకు సత్వర సహాయం అందించడం, సైబర్ క్రైమ్ కేసులు నమోదు చేయడం, దర్యాప్తు చేయడం మరియు నేరస్తులను అరెస్టు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ స్టేషన్‌లో రూ.లక్ష నుంచి అంతకన్నా ఎక్కువగా సైబర్ నేరాలకు గురైతే ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుంది. బాధితులు చేసిన ఫిర్యాదు పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేస్తామని, రూ.లక్ష కన్నా తక్కువగా ఉన్న సైబర్ నేరాలపై బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లోనే ఫిర్యాదు చేయవచ్చని సైబర్ క్రైమ్ సీపీ తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే బాధితులు 1930కి కాల్ చేయడం లేదా www.ఎన్‌సిఆర్పి.. పోర్టల్‌లో ఫిర్యాదు చేయొచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, సైబర్ పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలో డబ్బు పట్టివేత



మనోహరాబాద్ 2ఏప్రిల్(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఎన్నికలకు విరుద్ధంగా తీసుకవెళ్తున్న డబ్బులను పట్టుకున్నారు.మంగళవారం సిరిసిల్ల జిల్లాకు చెందిన ముద్రకోల నరేష్ ను చెక్ పోస్ట్ వద్ద ఆపి తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న 70 వేల రూపాయలను స్వాధీనం చేసుకొని,రశీదు ఇవ్వడం జరిగింది.స్వాధీనం చేసుకున్న డబ్బును డీటీఓ సిద్దిపేట్ కు పంపినట్లు స్థానిక ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందునా 50 వేల కంటే ఎక్కువ డబ్బులను ఎవ్వరు తీసుక వెళ్ళదానికి వీలులేదని,నగదుకు సంబంధించిన పత్రాలను అందజేసి తమ డబ్బులను తీసుకోవాలని వారు తెలిపారు.

## మెగా కంపెనీ సిబ్బందిపై మత్స్య శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన మత్స్యకారులు



ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 2

శనివారం రోజు అక్రమంగా సరస్వతి పంపు హౌస్ లో చేపలు పట్టిన మెగా కంపెనీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మరియు గ్రావిటీ కెనల్ లో చేపలు పట్టుటకు అనిమతి కోరుతూ పెద్దపల్లి జిల్లా డీ ఎఫ్ ఒ భాస్కర్ తో పాటు పెద్దపల్లి జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక నర్సయ్య కు, జిల్లా డైరెక్టర్ పోతారవేని క్రాంతి కుమార్ కు, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పిల్లి చంద్రశేఖర్ కు, గుంజపడుగు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మబ్బు శంకర్ లకు

వినతిపత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు విరబోయిన రాజేందర్ , మత్స్యకారులు సాదుల సదానందం, సాదుల మల్లేశ్, సాదుల కృష్ణ , ఉదరి శివ తదితరులు.

## గుర్తు తెలియనివాహనం ఢీకొని వీఆర్ఏ మృతి.

ప్రజా గొంతుక న్యూస్, జిల్లాస్టాఫ్,ఇఓపోర్టర్,గద్వాల జిల్లా



జోగులాంబగద్వాలజిల్లా అలంపూర్,జాతీయరహదారి (44) పై అలంపూర్ చౌరస్తా ఫ్లైఓవర్,బ్రిడ్జిపైన వెళ్తున్నబైక్,నుగుర్తుతెలియని వాహనండీకొనడంతో ప్రమాదం జరిగి గొల్ల విజయభానుమూర్తి(వీఆర్ఏ) అనే వ్యక్తి ఘటన స్థలంలోనేమృతిచెందాడు. విజయ్ భానుమూర్తి గతంలో(వీఆర్ఏ)గాపనిచేశారు. వీఆర్ఏవ్యవస్థరద్దయినతర్వాతప్రస్తుతంవిజయ భానుమూర్తిగద్వాలజిల్లాలో (మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ)ప్రభుత్వకాలేజీలో విధులునిర్వహిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఓదెల లో రేషన్ డీలర్ పై కేసు నమోదు..



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండల కేంద్రంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఓదెల మండలంలోని రేషన్ దుకాణం ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు ఈ నేపథ్యంలో రేషన్ షాప్ నెంబర్ .4420 షాప్ లో తనిఖీ చేయగా రేషన్ బియ్యం నిల్వలో 4 క్వింటాళ్ల 50 కేజీల రేషన్ బియ్యం తేడా ఉన్నట్లు గుర్తించి ఈ రేషన్ బియ్యం రేషన్ డీలర్ స్వాహా చేసి అక్రమ రవాణా సాగిస్తున్నట్లు భావించి రేషన్ షాపులు సీల్ చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం కేసు రిజిస్టర్ చేసి కలెక్టర్కు నివేదించినట్లు తెలియజేశారు ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వార్తలు వీరితోపాటు సివిల్ సప్లై డిటీలు శంకర్, రవీందర్ రాథోడ్ ఉన్నారు.

# అసలు సమస్య ఆశ్రిత గుజరాతీవాదం!










ఆధునిక భారతదేశ రాజకీయ పరిణామాలకు పునాది **1857**. బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య ప్రథమ పోరాటం సాగిన సంవత్సరమది. ఆ పోరాటం విజయవంతం కాకపోయినప్పటికీ, సామాజిక రంగంలో అదొక కొత్త సమీకరణల్ని ముందుకు తీసుకుని వచ్చింది. బ్రిటీష్ వలస వ్యతిరేక పోరాట కాలంలో హిందూ ముస్లీంల మధ్య ప్రగాఢ ఐక్యత ఏర్పడింది. ప్రాదేశిక జాతీయవాదం (%ఙవతీతీఙశీతీఝశ్రీ చీక్షఙశీఝశ్రీఙంఎ%) అనే భావన బలంగా ముందుకు వచ్చింది. భారతదేశ సరిహద్దుల లోపల నివసించేవారందరూ ఒకే జాతి అనేది దీని సారాంశం. దాని పేరు భారతజాతి / హిందూజాతి. హిందూ ముస్లిం సమూహాలు భారీ సంఖ్యలో ఢిల్లీ ఎర్రకోట ముందు నిలబడి, **80** యేళ్ళు దాటిన వృద్ధ చక్రవర్తి రెండవ బహదూర్ షా జాఫర్‌ను స్వాతంత్ర్య ఉద్యమంలో తమకు నాయకత్వం వహించమని ముక్తకంఠంతో కోరడం ఒక గొప్ప చారిత్రాత్మక ఘట్టం. ప్రజల కోరిక మేరకు జాఫర్ ఆ తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు. అందుకు శిక్షగా రంగూన్‌లో హౌస్ అరెస్టులో ఉండి **1962**లో చనిపోయాడు. ఆ తరువాత ఆరంభమైన జాతీయోద్యమం భారత స్వాతంత్ర్య ప్రథ పోరాటం నుంచి 'ప్రాదేశిక జాతీయవాదం'ను ఆదర్శంగా స్వీకరించింది.

గతంలో ఎవరు ఎక్కడ నివాసం వున్నా ప్రస్తుతం భారతదేశంలో విలీనమై నివసిస్తున్నారు కనుక వీరందరూ భారతీయులే అనేది ప్రాదేశిక జాతీయవాదం అవగాహన. ఉర్దూ మహాకవి ముహమ్మద్? అల్లమా ఇక్బాల్ **1904**లో 'సారే జహా సే అచ్ఛా హిందూసితా హమారా' (ప్రపంచంలో మహోన్నతమైనది మన హిందూదేశము) అనే పల్లవితో సుప్రసిద్ధ జాతీయ గీతాన్ని రాశారు. అందులోని ఒక చరణంలో 'మనం హిందువులం మనది హిందూదేశము' (హిందూ హై హమ్ %--% వతన్ హై హిందూస్తాన్ హమారా) అంటారు. ఇందులోని హిందూ, హిందూస్తాన్ వగయిరా పదాల్ని ప్రాదేశిక జాతీయవాద దృక్పథంతో రాశారు. ఇప్పుడు హిందూమతంగా ప్రచారంలో వున్నది అప్పట్లో సనాతనధర్మం పేరుతో వుండేది. హిందూ పదం జాతి పేరుగా వుండేది. ప్రాదేశిక జాతీయవాదం ప్రకారం దేశంలోని ముస్లింలు, క్రైస్తవులు అందరూ హిందువులే!

వినాయక్ దామోదర్ సావర్కర్ **1922**లో 'హిందూత్వ ఆవశ్యకతలు' పేరుతో ఒక సిద్ధాంత గ్రంథాన్ని రాశారు. దీన్ని **1923**లో 'హిందూత్వ %--% హిందువు అంటే ఎవరూ?' అనే పేరుతో ప్రచురించారు. సావర్కర్ పుస్తకానికి రెండు ప్రత్యేకతలున్నాయి. మొదటిది: హిందూ పదానికి ప్రాదేశిక అర్థాన్ని తొలగించి మతపరమైన అర్థాన్ని ఇచ్చారు. రెండోది: హిందూమత సమూహపు రాజకీయార్థిక సాంస్కృతిక ఆధిపత్యాన్ని సూచించడానికి 'హిందూత్వ' అనే కొత్త పదాన్ని ప్రయోగించారు. ఆ పదం సావర్కర్ స్వీయసృష్టి. అక్కడి నుండి మన రాజకీయాల్లో సాంస్కృతిక జాతీయవాదం (%జబశ్రీబతీఝశ్రీ చీక్షఙశీఝశ్రీఙంఎ%) ప్రవేశించింది. హిందూమత ప్రాతిపదికగా జాతి నిర్మాణం దీని లక్ష్యం. అంచేత దీన్ని హిందూ జాతీయవాదం అనవచ్చు. వి.డి. సావర్కర్ ప్రతిపాదించిన ద్విజాతి సిద్ధాంతం, హిందూ జాతీయవాదం ప్రేరణతో హిందువులకు రాజ్యాధికారాన్ని సాధించే లక్ష్యంతో **1925**లో ఆరెస్సెస్ ఏర్పడింది. ఆ సంస్థ రెండవ సర్సంగ్ ఛాలక్ గురూజీ ఎంఎస్ గోల్వాల్కర్ 'బంచ్ ఆఫ్ థాట్స్' అనే గ్రంథంలో హిందూదేశానికి మిత్రులు ఎవరో శత్రువులు ఎవరో వివరించారు. తలనుండి పుట్టినా, ఛాతీ నుండి పుట్టినా, ఉదరభాగం నుండి పుట్టినా కాళ్ళ నుండి పుట్టినా నాలుగు వర్ణాలూ ఒకే విరాట్ పురుషుని దేహం నుండి పుట్టాయి కనుక అవన్నీ పవిత్రమైనవే అనేది వారి వివరణ. వర్ణాల్లో ఒకటి ఎక్కువ అనీ మరొకటి తక్కువ అని భావించడం, హిందూ సమాజంలో నిచ్చెనమెట్ల వ్యవస్థ వుందని చెప్పడం తప్పు అంటూ వారు హిందూ ఐక్యతను బోధించారు.

మరోవైపు, ముస్లింలు భారతదేశంలో పుట్టి, ఇక్కడే బతికి, ఇక్కడే చనిపోయినా భారతదేశం వారికి పితృభూమి, కర్మభూమి మాత్రమే అవుతుంది గానీ పుణ్యభూమి మాత్రం కాదు. కాబట్టి వారు 'అన్యులు' అనేది గోల్వాల్కర్ వర్గీకరణ. ఇదే ప్రమాణం క్రైస్తవులు, కమ్యూనిస్టులకు కూడ వర్తిస్తుందని వారొక సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశారు. అక్కడితో ఆగకుండా 'ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు హిందూదేశానికి అంతర్గత ముప్పు' అని ప్రకటించారు.

సమాజంలో వ్యష్టి ప్రయోజనాలని పరిరక్షించాలనే ప్రజాస్వామ్యం, సమిష్టి ప్రయోజనాలను కాపాడాలనే సామ్యవాదం రెండూ భారత సమాజానికి పనికిరావని ఎంఎస్ గోల్వాల్కర్ ప్రగాఢ అభిప్రాయం. యజమానులు %--% శ్రామికులు అనే సామాజికార్థిక విభజన వారికి నచ్చేది కాదు. నాలుగు వర్ణాలవారు ఎవరి హక్కుల్ని వారు ఆస్వాదిస్తూ, ఎవరి బాధ్యతల్ని వారు నిర్వర్తించే వర్ణవ్యవస్థే ప్రపంచంలో నిలిచి వెలుగుతుందని వారు ప్రవచించారు.

దేశం బలపడడానికి ఆర్థిక రంగంలో హిందూ పెట్టుబడిదారుల్ని ప్రోత్సహించాలనే మాట గోల్వార్కర్ నాటికే వుంది. అయితే, దేశంలో సామ్యవాద భావాలు, కమ్యూనిస్టు పార్టీల ప్రభావం బలంగావున్న కారణంగా అప్పట్లో ఆరెస్సెస్ దాని రాజకీయ విభాగాలయిన జనసంఘ్, బీజేపీలు పెద్దగా ప్రభావాన్ని చూపలేకపోయాయి. **1990**వ దశకం ఆరంభంలో తూర్పు యూరప్, రష్యాల్లో కమ్యూనిస్టు ప్రభుత్వాలు పతనం అయ్యాక, గ్యాట్ ఒప్పందాలు కుదిరాక, సరళీకృత ఆర్థిక విధానం రంగప్రవేశం చేశాక సాంస్కృతిక జాతీయవాదానికి ఆర్థిక జాతీయవాదాన్ని జత చేశారు. ఈ ఘనత లాల్ కిషన్ ఆద్వాణీకి దక్కుతుంది. బడా పెట్టుబడిదారీ సంస్థలు ఆరెస్సెస్, బీజేపీలను ప్రోత్సహించడం మొదలెట్టాయి. ఈ ఫార్ములా రెండు పక్షాలకూ ప్రయోజనకారిగా మారింది. ఇరువురూ ఒక అవగాహనతో ఒకరినొకరు సమర్థించుకుంటూ ఒకరు ఆర్థిక రంగంలో, మరొకరు రాజకీయ రంగంలో బలపడ్డారు. నరేంద్ర దామోదర్ దాస్ మోదీజీ **2001** చివర్లో గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యాక సాంస్కృతిక జాతీయవాదం, ఆర్థిక జాతీయవాదం కొత్త పుంతలు తొక్కాయి. నరేంద్ర మోదీజీ చొరవతో గుజరాత్‌లో హిందూ జాతీయవాదం గుజరాత్ జాతీయవాదంగా, గుజరాత్ ఆర్థిక జాతీయవాదంగా కొత్త శక్తిని పుంజుకుంది. గుజరాత్ మోడల్‌నే భారతదేశ మోడల్‌గా మార్చడానికి గుజరాతీ మెగా కార్పొరేట్లు గుజరాత్ ముఖ్యమంత్రిని దేశప్రధానిగా మార్చుకున్నారు.

మోదీజీ ప్రధాని అయ్యాక గుజరాత్ మెగా కార్పొరేట్లకు భారీ మేళ్ళు జరిగాయన్న అభిప్రాయం బలంగా ఉంది. దీనినే చాలామంది ప్రయోజిత పెట్టుబడీదారీ వ్యవస్థ (క్రోనీ కేపిటలిజం) అంటున్నారు. అందుకు భిన్నంగా, గుజరాత్ మెగా కార్పొరేట్లే తమ ధనబలాన్నీ, మీడియా బలాన్నీ ప్రయోగించి తమకు అనుకూలురైన మోదీజీని దేశప్రధాని కుర్చీలో కూర్చోబెట్టుకున్నారనే వాదనా వుంది. దీనినే ప్రయోజిత ప్రజాస్వామ్యం (క్రోనీ డెమోక్రసీ) అంటున్నారు.

రాజకీయార్థిక రంగాల్లో ఇటీవలి పరిణామాల్ని లోతుగా గమనిస్తే దేశంలో ప్రయోజిత ప్రజాస్వామ్యం కొనసాగుతున్నదనే వాదనకే బలం చేకూరుతోంది. క్రోనీ డెమోక్రసీ అంటే ప్రజాస్వామ్యానికి నాలుగు మూల స్థంభాలయిన శాసన, కార్యనిర్వాహక, న్యాయ, మీడియా వ్యవస్థల పనితీరు ప్రాయోజిత కార్యక్రమాలుగా మారిపోయాయని అర్థం. క్రోనీ డెమోక్రసీ అనేది కొత్త సిద్ధాంతం ఏమీకాదు. మనం పెద్దగా పట్టించుకోలేదుగానీ మార్క్సిస్టు మూల సూత్రాల్లోనే ఈ ప్రస్తావన వున్నది. 'పెట్టుబడీదారీ వ్యవస్థ తన ప్రయోజనాలకు అనుకూలమైన పార్లమెంటరీ వ్యవస్థను రూపొందించుకున్నది' అని కార్ల్ మార్క్స్ అన్నాడు. పెట్టుబడీదారులు తమ ప్రయోజనాలను నెరవేర్చిపెట్టే రాజకీయ నాయకుల్ని దేశాధినేతలుగా నియమించుకునేందుకు ఇది అవకాశం ఇస్తుంది. గుజరాతీ మెగా కార్పొరేట్లు తమ ప్రతినిధిని దేశాధినేత స్థానంలో పెట్టుకునే స్థాయికి ఇప్పుడు ఇది అభివృద్ధి చెందింది.

ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశాన్ని అణిచివేస్తున్నదనే వాదనలు గోల్వార్కర్ నాటికే వున్నాయి. దక్షిణాదికి చెందిన ఆదిశంకరాచార్యను తాము ఎంతగా గౌరవిస్తారో వారు చాలా వివరంగా చెప్పుకొచ్చారు. అయినప్పటికీ ఆ వివాదం మళ్ళీ రాజుకుంది. దక్షిణాది ఆరు రాష్ట్రాల్లో ఎక్కడా ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం లేకపోవడం దీనికి ఒక సంకేతం. ఇప్పుడు ఉత్తరాది వ్యతిరేకతతోపాటూ గుజరాతీ వ్యతిరేకత కూడా దేశమంతటా క్రమంగా పుంజుకుంటున్నది.

ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టుల్ని సామాజికంగా వెలివేస్తున్నాం, ఆర్థికంగా అణచివేస్తున్నాం, రాజకీయంగా దూరంగా పెడుతున్నాం అని చెప్పడం ద్వారా కరడుగట్టిన హిందూత్వవాదుల్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు సంఘపరివారం చేస్తున్నది. అయోధ్యలో రామాలయ నిర్మాణం ద్వారా సామరస్య హిందువులని సంతృప్తిపరచే ప్రయత్నం చేస్తున్నది. ఇలాంటి ముసుగులు ఎన్ని కప్పినా కేంద్ర ప్రభుత్వ గుజరాతీ పక్షపాతం అందరికీ స్పష్టంగానే కనిపిస్తున్నది. జాగ్రత్తగా గమనిస్తే ఉత్తర %--% దక్షిణ వివాదంకన్నా, గుజరాతీ వ్యతిరేక వివాదం వేగంగా రగులుకుంటున్నది.